నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
1
శనివారం నవంబర్ 30, 2024 www.navatelangana.com

డిసెంబర్ 4, 11, 18 తేదీల్లో సదరం క్యాంపులు

- డిఆర్డిఏ పీడీ సురేందర్

నవతెలంగాణ-కామారెడ్డి

డిసెంబర్ 4 11 18 తేదీల్లో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో విక లాంగుల వికలాంగత్వ గుర్తింపు కొరకు సదరం క్యాంపులు నిర్వహించబడతా యని జిల్లా డిఆర్డిఏ పీడీ సురేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. సదరం క్యాంపుకు కొత్తగా వచ్చేవారు ప్రతి సోమవారం నుండి శనివారం వరకు మీసేవ కేంద్రాల్లో టోకెన్ తీసుకోవాలన్నారు. టీజీ సెర్ప్ నుండి మీకు వచ్చే తేదీలలో ఆధార్ కార్డు ఒరిజినల్, సంబంధిత మెడికల్ సర్టిఫికెట్లు, వికలాంగత్వ పాస్పోర్ట్ సైజ్, ఫుల్ ఫోటో మొదలగు వాటిని తీసుకొని ఉదయం 9 గంటల వరకు ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగే సదరం క్యాంపుకు రావాలని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు. రెన్యువల్‌కు సంబంధించిన వారు ఈ సంవత్సరం డిసెంబర్ లో జరిగే సదరం క్యాంపు కోసం ఈ నెల 30 (శనివారం) ఉదయం 11గంటలకు మీసేవ కేంద్రాల్లో టోకెన్ తీసుకొని అందులో సూచించిన తేదీన ఆధార్ కార్డు ఒరిజినల్, జిరాక్స్, సంబంధిత మెడికల్ సర్టిఫికెట్లు, వికలాంగత్వం ఉన్న ఫోటో తీసుకొని సదరన్ క్యాంపుకు రావాలని ప్రకటనలో తెలిపారు.

సీఎంఆర్ కోసం రైస్‌మిల్లర్లు బ్యాంక్ గ్యారెంటీ, అగ్రిమెంట్లు సమర్పించాలి

నవతెలంగాణ-కామారెడ్డి

ప్రస్తుత 2024-25 సంవత్సరం సి.ఎం.ఆర్. కోసం రైస్ మిల్లర్లు బ్యాంక్ గ్యారంటీ, అగ్రిమెంట్లు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని రైస్ మిల్లుల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సంవత్సరం ధాన్యం కేటాయింపులు జరుగుతున్న దృష్ట్యా మిల్లర్లు గ్యారంటీ లను, అగ్రిమెంట్లు అందజేయాలని తెలిపారు. గత 2021-22, 2022-23 సంవత్సరాలకు సంబంధించిన పెండింగులో ఉన్న సి.ఎం.ఆర్. వెంటనే సరఫరా చేయాలనీ లేనిచో డిఫాల్ట్ అయిన మిల్లులపై చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, పౌర సరఫరాల కార్పొరేషన్ జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా పౌర సరఫరాల అధికారి నరసింహ రావు, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

కేసీఆర్‌ది దొంగదీక్ష

- ప్రజల ఉద్యమం, ఆకాంక్షను గౌరవించి సోనియాగాంధే తెలంగాణ ఇచ్చారు
- కాళేశ్వరం కాదు కూలేశ్వరం
- కమీషన్ల కోసం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన కేసీఆర్
- ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి విమర్శలు
- జిల్లాలో పర్యటన.. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన.. అధికారులతో సమీక్ష



ధర్పల్లిలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డివెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-ధర్పల్లి/డిచ్‌పల్లి/నిజామాబాద్‌సిటీ

కేసీఆర్ వల్లనే తెలంగాణ వచ్చిందని బీఆర్ఎస్ నాయకులు అబద్దపు ప్రగల్బాలు పలుకుతున్నారు. కేసీఆర్ చేపట్టింది దొంగ దీక్ష. ఆ దీక్ష వల్ల తెలంగాణ రాలే. ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకున్న సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చినట్టు' ఆర్‌అండ్‌బీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ కోసం కోట్లాది మంది ప్రజలు ఉద్యమించారని, వేల మంది యువకుల బలిదానాలు చేసుకున్నట్టు తెలిపారు. శ్రీకాంత చారి, కానిస్టేబుల్ కిష్టయ్య ఇలా ఎందరో ప్రాణ బలిదానాలతో పాటు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు తమ పదువులను తృణ ప్రయంగా వదిలి సోనియాకు తెలంగాణ ఆకాంక్షపై వివరించామని, దీంతోనే సోనియమ్మ చలించి తెలంగాణ ఇచ్చిందని తెలిపారు.

నిజామాబాద్ జిల్లాలో శుక్రవారం మంత్రి పర్యటించారు. ముందుగా ఇందల్వాయి మండలం నల్లవెల్లిలో 22 కోట్ల రూపాయలు నిధులతో నిర్మిస్తున్న రోడ్డు పనులకు రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతుతో కలిసి శంకుస్థాపన చేశారు. నల్లవెల్లి టూ మంగ్యానాయక్ తండా రోడ్‌కు రూ. 4 కోట్లు, నల్లవెల్లి టూ గౌరారం రెండు వరుసల రోడ్డు రూ.18 కోట్ల పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం దర్పల్లి మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం నుంచి ఇంద్రనగర్ తండా, భేల్య తండా, తండా దమ్మన్నపేట వరకు 8 కోట్లతో చేపట్టబోయే డబుల్ రోడ్డు పనులకు శంకు స్థాపన చేశారు. అనంతరం ధర్పల్లిలో నిర్వహించిన సభలో ప్రసంగించారు. జాతీయ రహదారులను అనుసంధానం చేస్తున్నామని, రానున్న రోజుల్లో ఇందల్వాయి నుంచి సిరిసిల్ల వైపు రోడ్డు పనులు జరగనున్నాయని అన్నారు. రానున్న మూడు సంవత్సరాల్లో ఈ ప్రాంతంలోని అన్ని తండాలనుండి మండల కేంద్రాలకు, మండలాలనుండి జిల్లా కేంద్రాలకు ఆర్‌అండ్‌బీ, పంచాయతీ రాజ్‌లతో కలిపి డబుల్ రోడ్డు పనులు చేపిస్తానని హామీ ఇచ్చారు.

కాంగ్రెస్ పార్టీ చేసేదే చెప్తదని, చెప్పింది చేస్తదని అన్నారు. కానీ కేసీఆర్ హయాంలో కమీషన్ కోసం కాళేశ్వరాన్ని కూలేశ్వరం చేశారని దుయ్యబట్టారు. చుక్క నీరు ఉపయోగించకుండా ఆ ప్రాజెక్టు కింద రైతు సోదరులు లక్ష ఎకరాల పంట సాగుచేశారాని అన్నారు. మహిళలకు లక్షాధికారులను చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని అన్నారు. ఇందుకు కార్యక్రమంలో మహిళా సంఘాలకు రూ.3.5 కోట్ల చెక్కును అందించారు.

కేసీఆర్ లాగ 10 సంవత్సరాల్లో ప్రజలకు బుట్టకపు మాటలు చెప్పే ప్రభుత్వం కాదని, 10 ఏండ్ల కాలంలో పేద ప్రజలకు ఒక్క ఇంటి నిర్మాణం చేయలేదని, అవి కట్టి ఒక్కరికి కూడా పేదలలు అందివ్వలేదని ఎద్దేవ చేశారు. డిసెంబర్ 14 సోనియమ్మ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్రంలోని పేద ప్రజలకు సొంత ఇంటి కల సాకారం చేయబోతున్నామని అన్నారు. సొంత స్థలం ఉన్నవారికి 5 లక్షలు అందించనున్నామని అన్నారు.

అంతకు ముందు ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజక వర్గ అభివృద్ధిలోని కొన్ని నివేదికలు, అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చెయ్యాలని కోరగా, స్పందించిన మంత్రి గన్నారం వద్ద బ్రీజ్ తోపాటు, డబుల్ రోడ్డు పనులకు అధికారులు తక్షణమే నివేదిక అందించాలని ఆదేశించడంతో పాటు త్వరగా పనులు ప్రారంభించేందుకు తగిన ఏర్పాట్లు చెయ్యాలను అట్టి పనులకు రేపే మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. దింతోపాటు దర్పల్లి మండలకేంద్రములోని సెంట్రల్ లైటింగ్ కొంతవరకే నిధులు మంజూరయ్యాయని అది పూర్తి స్థాయిలో నిధులు అవసరము ఉందని కోరగా తప్పకుండా మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే కామారెడ్డి నుండి కమ్మర్ పల్లి వయా సిరికొండ డబుల్ రోడ్డు పనుల విషయంలో తాను ఢిల్లీ పర్యటన అనంతరము చూస్తానని హామీ ఇచ్చారు.

కార్యక్రమం మధ్యలో మండల స్థాయి కార్యకర్తలు మంత్రిని సన్మానించేందుకు వెళ్లగా, శలువలు ఎందుకయ్యా మీరు కాంగ్రెస్ పార్టీక ఓట్లేసి గెలిపించారుగా అని నవ్వుతూ చమత్కరించారు. మండల కేంద్రానికి వచ్చేముందు గ్రామ శివారులో ఉన్న శ్రీ లక్ష్మి నర్సింహా స్వామి ఆలయంలో ప్రత్యేక దర్శనం చేసుకున్నారు. ఆలాయ అభివృద్ధికి నిధులు కావాలని మంత్రికి కోరగా వెంటనే స్పందించి తను సొంతంగా 5 లక్షలు రూపాయలను కమిటీకి అందించారు. కార్యక్రమం జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మికాంత్‌రావు, నిజామాబాద్ మార్కెట్ కమిటీ అధ్యక్షులు ముప్పా గంగారెడ్డి, ఉర్దూ అకాడమీ చెర్మన్ తాహేర్ బిన్ హందాన్, ఐసిడియస్ తరచంద్ నాయక్, మండల అధ్యక్షులు ఆర్మూర్ చిన్న బాలరాజ్, నాయకులు శేఖర్ గౌడ్, మునిపల్లి సాయి రెడ్డి, మనోహర్ రెడ్డి, సుభాష్, మిట్టపల్లి గంగారెడ్డి, చెలిమేల శ్రీనివాస్, చెలిమేల నర్సయ్య, బిక్కల బాలయ్య మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి : రోడ్ల అభివృద్ధికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు మోత్కురి నవీన్ గౌడ్, మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి, సొసైటీ చైర్మన్లు చింతలపల్లి గోవర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, డిసిసి డెలిగేట్ వెంకట్ రెడ్డి,టి సుధాకర్, చింతల కిషన్,బోర్ వేల్ రాజేందర్ రెడ్డి, గంగారెడ్డి,ఎల్ ఐసి గంగాధర్, మాజీ ఐడిసిఎంఎస్ చైర్మన్ మునిపల్లి సాయిరెడ్డి, ఆశిష్,కర్ప మోహన్ , కుమ్మరి గంగాధర్, మాజీ కో ఆప్షన్ సభ్యులు శ్యాం సన్, మాజీ వైస్ ఎంపీపీ పూర్య నాయక్, రమేష్ నాయక్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధిపై సమీక్ష

నిజామాబాద్‌సిటీ : భారీ వర్షాలకు జిల్లాలో దెబ్బతిన్న రోడ్లకు యుద్ధప్రాతిపదికన మరమ్మతు పనులు చేపట్టి ప్రజా రవాణ వ్యవస్థకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర రోడ్లు-భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఎక్కడ కూడా రోడ్లపై గుంతలు లేకుండా ఆధునిక సాంకేతిక పద్ధతులలో మరమ్మతులు చేపడుతుండడం వల్ల చాలాకాలం పాటు రహదారులు మన్నికగా ఉండేలా ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్నామని అన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అధికారులతో జిల్లా ప్రగతిపై సమీక్ష జరిపారు. ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, జాతీయ రహదారుల నిర్మాణాలు, ఆర్ ఓ బీ పనుల ప్రగతి, ధాన్యం సేకరణ, రైతులకు బిల్లుల చెల్లింపులు, మిషన్ భగీరథ నీటి సరఫరా తదితర అంశాలపై సమీక్ష నిర్వహించిన మంత్రి, అధికారులకు దిశానిర్దేశం చేశారు.



డిచ్‌పల్లి : రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి

కాకతీయలో హాస్టల్ విద్యార్థి మృతి

- అనారోగ్యానికి గురికాగా.. టాబ్లెట్స్‌తో సరి
- మూడో ఫ్లోర్ నుంచి వస్తుండగా ఒకటో ఫ్లోర్లో కుప్పకూలిన 9వ తరగతి విద్యార్థి
- యాజమాన్యం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు



నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ నగరంలోని కాకతీయ విద్యాసంస్థల హాస్టల్‌లో ఉండి చదువుకుంటున్న 9వ తరగతి విద్యార్థి శివజాస్విత్‌రెడ్డి(14) మృతిచెందాడు. అనారోగ్యానికి గురికావడంతో సిబ్బంది టాబ్లెట్స్ ఇచ్చి సరిపెట్టగా.. శుక్రవారం తల్లిదండ్రులు వచ్చారని స్కూల్ 3వ అంతస్తు నుంచి కిందకు నడుచుకుంటూ వస్తుండగా.. ఒకటవ అంతస్తులో కుప్పకూలాడు. కాగా పక్కనే ఉన్న ప్రతిభ ఆస్పత్రికి తరలించగా.. మృతిచెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు. యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా బాలుడి మృతి చెందాడని బాలుడి కుటుంబీకులు, విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు.

వివరాలు మెయిన్‌లో..

సీఐటీయూ ఆధ్వర్యంలో దేశాయిబీడీ కంపెనీని దిగ్బంధించిన బీడీ కార్మికులు

- దిగి వచ్చిన యాజమాన్యం.. కార్మికుల డిమాండ్‌లకు అంగీకారం





మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్.. కంపెనీని దిగ్బంధించిన బీడీ కార్మికులు

నవతెలంగాణ-మాచారెడ్డి(కామారెడ్డి)

బీడీ కార్మికుల సమస్యలను పరిష్కరించకపో వడంతో మాచారెడ్డి మండలం పరిధిపేట్ గ్రామంలో గల దేశాయి బీడీ కంపెనీని శుక్రవారం సీఐటీయూ నాయకులతో కలిసి బీడీ కార్మికులు కార్యాలయాన్ని ముట్టడించారు. స్థానిక మేనేజ్మెంట్, టేకేదారులు బీడీ కార్మికుల సమస్యల పరిష్కరిస్తామని మాట ఇచ్చి కార్మికులను అందర్నీ శుక్రవారం సెంటర్‌కు రమ్మని చెప్పి.. కార్మికులందరూ వచ్చిన తర్వాత టేకదారులు, యాజమాన్యం ముఖం చాటేసి రాకుండా పోయారు. దాంతో ఆగ్రహించిన కార్మికులు ఉదయం 10 గంటలనుండి సాయంత్రం ఐదు గంటల వరకు పరిధి పట్ కార్యాలయాన్ని ముట్టడించి కార్యాలయలోనే కూర్చుండిపోయారు. దీంతో యజమాన్యం దిగివచ్చి రేపటి నుంచి పది వేల బీడీల నుంచి 2000 బీడీలు కట్ చేయడం బంద్ చేస్తామని, అగ్రిమెంట్ పేపరు ప్రతి బ్రాంచ్‌లో టేకదారులతో రాసి కార్మికులకు ఇస్తామని హామీ ఇచ్చారని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఒప్పందం మీడియా మిత్రులు, పోలీస్ అధికారులు, గ్రామ పెద్దలు, యూనియన్ నాయకులు, కార్మికుల సమక్షంలో ఒప్పుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీడి అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా కోశాధికారి సత్యం, జిల్లా నాయకులు శ్రీహరి, భాగ్యమ్మ, మంజుల, రాణి , మంజుల, జ్యోతి, లక్ష్మి, కళావతి, శ్రీలత, మమత తదితరులు పాల్గొన్నారు.

డిసెంబర్ 05 లోపు పది పరీక్ష ఫీజుకు గడువు : డీఈవో

నవతెలంగాణ-కామారెడ్డి

ఈ సంవత్సరం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల పదవ తరగతి చదువుకుంటున్న విద్యార్థులు మార్చ్ 2025 సంవత్సరంలో జరిగే పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ఫీజును డిసెంబర్ 5వ తేదీ లోపు చెల్లించాలని, ఫీజు రుసుము 125 రూపాయలుగా నిర్ణయించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రాజు తెలిపారు. డిసెంబర్ 12వ తేదీలోగా అయితే 50 రూపాయల అపరాధరుసుం చెల్లించవలసి ఉంటుందని, డిసెంబర్ 19 లోగా అయితే 200 రూపాయలు, చివరిగా డిసెంబర్ 30వ తేదీ లోపు చెల్లించే విద్యార్థులు 500 రూపాయలు అపరాధరుసుంతో విద్యార్థి చదివే పాఠశాలలో చెల్లించవలసి ఉంటుందని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

సీపీఐ(ఎం) నాయకులు సాయిబాబా మృతి



నవతెలంగాణ-చందూర్ (వర్ని)

సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు కామ్రేడ్ సాయిబాబా అకాల మృతి పార్టీకి, విప్లవ ఉద్యమానికి తీరని లోటని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి రమేష్ బాబు అన్నారు. సాయిబాబా కుటుంబానికి పార్టీ జిల్లా కమిటీ ప్రగాడ సానుభూతి తెలుపుతుందన్నారు. సాయిబాబా గురువారం ఆస్తమా వ్యాధితో బాధపడుతూ, సాయంత్రం 5 గంటల సమయంలో మృతి చెందారు. శుక్రవారం ఆయన అంత్యక్రియలు స్వగ్రామం చందూరులో జరిగాయి. అంత్యక్రియలకు పార్టీ ఏరియా కార్యదర్శి నన్నేసాబ్, జిల్లా నాయకులు పెద్ది వెంకట్రాములు, వెంకటేష్, నూర్జహాన్, గంగాధరప్పా, ఏశాల గంగాధర్, ఏరియా నాయకులు లక్ష్మణ్, అశోక్, భూమయ్య, గంగాధర్, లక్ష్మి, కొక్కొండు హాజరై నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ, సాయిబాబా కులమతాలకతీతంగా చందూర్ మండల ప్రజలు ఎదుర్కొంటున్న పోడు భూములు, భగత్ సింగ్ కాలనీలో ఇండ్ల స్థలాల సమస్యలపై, కార్మిక, కర్షక, శ్రామిక, పేద ప్రజల సమస్యలపై నిరంతరం రాజీలేని పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధన కోసం కార్యకర్తలు నడుంబిగించాలని కోరారు.

వైన్స్‌షాపులపై కేసులు

- "బస్టాండ్ లో వైన్స్ షాప్" కథనానికి ఎక్సైజ్ స్పందన
- బస్టాండ్ నుంచి తరలించేందుకు కమిషన్‌కు నివేదిక ఇచ్చినట్టు వెల్లడి



రికార్డులు తనిఖీ చేస్తున్న ఎక్సైజ్ సీఐ

నవతెలంగాణ-బిచ్కుంద

ఈ నెల 28న నవతెలంగాణ దినపత్రికలో ప్రచురితమైన "బస్టాండ్ లో వైన్స్ షాప్" నిబంధనలకు విరుద్ధంగా బస్టాండ్లో ఏర్పాటు కథనానికి ఎక్సైజ్ అధికారులు స్పందించారు. శుక్రవారం బస్టాండ్‌లో ఉన్న తుల్జా భవాని వైన్స్, మిషన్ కల్లాలి చౌరస్తాలో కోర్టు సమీపంలో గల శివ మల్హార్ వైన్స్ లను ఎక్సైజ్ సీఐ సత్యనారాయణ తనిఖీలు చేసి కేసులు నమోదు చేశారు. ఎక్సైజ్ సీఐ సత్యనారాయణ మాట్లాడుతూ వైన్స్ రికార్డులను స్టాకును పర్మిట్ రూములను తనిఖీలు చేసినట్టు తెలిపారు. బస్టాండ్ లో గల తుల్జా భవాని వైన్స్ లో నౌకర్ నామా లేని వ్యక్తులు మద్యం విక్రయిస్తున్నారని దృష్టికి రావడంతో కేసు నమోదు చేశామని పర్మిట్ రూంలో తినుబండారులు అమ్ముతున్నా రని కుర్చీలు బల్లలు వేసి సిట్టింగ్లు ఏర్పాటు చేసి మద్యం బాటిల్ సీల్ తీసి లూస్‌గా విక్రయిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని దీంతో కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. నౌకర్ నామా కలిగిన వ్యక్తులే వైన్స్ లలో మద్యం విక్రయించాలని పర్మిట్ రూములలో మద్యం సేవిస్తున్న వ్యక్తులతో పాటు అపరిచిత వ్యక్తులు అనుమానితులు ఎవరైనా సంచరిస్తున్నారా అని తనిఖీ చేపట్టారు. పర్మిట్ రూములలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని మద్యం సేవిస్తున్న వ్యక్తుల కోసం ఉచితంగా తాగునీరు ఏర్పాటు చేయాలని కుర్చీలు బల్లలు ఏర్పాటు చేయరాదని ముఖ్యంగా తిరుబండారాలు అమ్మ రాదని వైన్స్ నిర్వాహకులకు సూచించినట్లు సిఐ తెలిపారు. వైన్స్ నిర్వహకులు ఈ నిబంధనలను తప్పక పాటించాలని లేనియెడల జరిమానాలు విధించడంతో పాటు వైన్స్ సీజ్ చేయనున్నట్లు తెలిపారు. కాగా బస్టాండ్‌లో నుంచి వైన్స్ తొలగించేందుకు ఎక్సైజ్ కమిషన్ దృష్టికి తీసుకెళ్లామని, త్వరలోనే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అనేక నిర్బంధాల నడుమ ఉద్యమం

- 3.50 కోట్ల మంది పండుగ దీక్ష దివస్
- బిడ్డను తిహార్ జైల్లో పెట్టినా కేంద్రం ముందు తలవంచలే
- దీక్ష దివస్‌లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్
- తెలంగాణ చెట్టుకు తల్లివేరు.. కేసీఆర్
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల



నిజామాబాద్‌లో దీక్ష దివస్‌లో పాల్గొన్న వేముల, మాజీ ఎమ్మెల్యేలు, నాయకులు

నవతెలంగాణ-కామారెడ్డి/కంఠేశ్వర్

అనేక నిర్బంధాల నడుమ నాడు కేసీఆర్ తెలంగాణ ఉద్యమం చేపట్టినట్టు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. నిరాహార దీక్ష చేపట్టి కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ వచ్చుడో అనే నినాదంతో దీక్ష చేపట్టడంతో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఇచ్చేందుకు ముందుకు వచ్చిందని తెలిపారు. దీక్ష దివస్ ఒక్క బీఆర్ఎస్ పార్టీ చేసుకునే పండుగ కాదని, రాష్ట్రంలో ఉన్న 3.50 కోట్ల మంది ప్రజలు చేసుకునే పండుగ అని అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సత్యగార్డెన్‌లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు యంకె ముజీబోద్దిన్ అధ్యక్షతన దీక్ష దివాస్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. అంతకుముందు తెలంగాణ తల్లి విగ్రహం, పోలీస్ కృష్ణయ్య విగ్రహం, అమరవీరుల స్తూపాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సత్య గార్డెన్లో దీక్ష దివస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రావటం కోసం తన పదవులకు సైతం రాజీనామా చేసి తెలంగాణ ఉద్యమాన్ని కెసిఆర్ ప్రారంభించాడన్నారు. ఉద్యమ సమయంలో ఆంధ్ర పాలకులు ఎన్ని ఇబ్బందులు పెట్టినా, పోలీస్ కేసులు చేసిన భయపడకుండా ఉద్యమాన్ని కొనసాగించారన్నారు. తెలంగాణ తమకు ఏర్పడితే నీళ్లు, నిధులు ఉద్యోగాలు తెలంగాణ బిడ్డలకే వస్తాయని తెలంగాణ ప్రజలు సైతం ఆయన వెన్నంటుండి తెలంగాణ ఉద్యమాన్ని కొనసాగించారని అన్నారు. ఆంధ్ర పాలకుల నిర్లక్ష్యంతో ఎంతోమంది తెలంగాణ బిడ్డలు ఆత్మహత్యలు చేసుకుంటుంటే ఇక లాభం లేదు అనుకున్న కేసీఆర్ నవంబర్ 29న తాను సచ్చుడో, తెలంగాణ వచ్చుడో అనే నినాదంతో, తెలంగాణ వస్తే జైత్రయాత్ర, నేను మరణిస్తే శవయాత్ర అప్పటివరకు ఈ దీక్షను వీడనని దీక్షపూని తెలంగాణ సాధించాడన్నారు. తెలంగాణ సాధించి తొమ్మిదిన్నర సంవత్సరాలు రాష్ట్రాన్ని పలు విధాలుగా అభివృద్ధి చేసిన కేసీఆర్ ను కేంద్రం ముందు తలవంచుకునేలా చేసుకోవాలని కవితపై తప్పుడు కేసులు పెట్టి తీహార్ జైలుకు పంపించిన కేసీఆర్ మాత్రం కేంద్రం ముందు తలవంచ లేదన్నారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పోరాటం ఫలితంగానే ఇడియా స్కిల్స్ కోసం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదాని వద్ద తీసుకున్న 100 కోట్ల రూపాయల విరాళాలని తిరిగి పంపించాడు అని అన్నారు. కార్యక్రమంలో మాజీ విప్ గంపగోవర్ధన్, ఎల్లారెడ్డి, మాజీ శాసనసభ్యులు జాజల సురేందర్, నిజామాబాద్, కామారెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్లు ధాఫెదర్ శోభ రాజు, కామారెడ్డి జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ పరికి ప్రేమ్ కుమార్, టి పి ఎస్ సి మాజీ డైరెక్టర్ సుమిత్రానంద్, గరిగంటి లక్ష్మీనారాయణ, గంద్ర మధుసూదన్ రావు, గైని శ్రీనివాస్ గౌడ్, కుంభాల రవి యాదవ్, కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, జుక్కల్ బి ఆర్ ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకుల, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ చెట్టు తల్లివేరు.. కేసీఆర్

కంఠేశ్వర్ : కెసిఆర్ దీక్షతోనే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని,కాంగ్రెస్ మోసపు మాటలతోనే తెలంగాణ ఉద్యమం ఎగిసింది అని మాజీ ఎమ్మెల్సీ, దీక్షా దివస్ జిల్లా ఇన్చార్జి ఫారూక్ హుస్సేన్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం తెలంగాణ ఉద్యమ నేత, బీఆర్ఎస్ వ్యవస్థాపకులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తెలంగాణ సాధన కోసం చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షను గుర్తు చేసుకుంటూ బీఆర్ఎస్ పార్టీ దీక్ష దివస్ చేపట్టింది. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో దీక్ష దివస్ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేశారు. అంబేద్కర్, గాంధీ విగ్రహాలకు పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దీక్షాదివస్ కర్మ,కర్త,క్రియ అయిన తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ నికార్సయిన పార్టీ అని, సీఎం రేవంత్ పై ప్రజలు తిరగబడుతున్నారన్నారు. ఏడాది పాలనలోనే ప్రజలు తిట్ల పురాణం అందుకున్నారని, రేవంత్ రెడ్డి కి మూడింది తెలంగాణ లో చిల్లర ప్రభుత్వం నడుస్తోందని విమర్శించారు. దీక్షా దివస్ రోజు మీడియా డైవర్షన్ కోసమే మంత్రులు పర్యటనలు పెట్టుకున్నారన్నారు.

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ మొక్కకాదని, వటావృక్షమని స్పష్టం చేశారు. తెలంగాణ, కేసీఆర్ ను వేర్వేరుగా చూడలేమన్నారు. తెలంగాణ చరిత్రలో కేసీఆర్ ది ఎప్పటికీ చేరిపేయలేని సంతకమన్నారు. దీక్షాదివస్ కర్మ కర్త, క్రియ అయిన తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరం, ఫోటో ఎగ్జిబిషన్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు బిగాల గణేష్ గుప్తా,బాజిరెడ్డి గోవర్ధన్,బోధన్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆయేషా ఫాతిమా షకీల్,మాజీ జడ్పి చైర్మన్ విఠల్ రావు,సీనియర్ నాయకులు రాంకిషన్ రావు,రాజారాం యాదవ్,అలీం,బాజిరెడ్డి జగన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉద్యమ కారులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.



కామారెడ్డిలో మాట్లాడుతున్న ప్రవీణ్‌కుమార్

బోనస్ సంబరాలు

నవతెలంగాణ-రెంజల్



కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

తెలంగాణ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని, రైతుల రుణమాఫీతోపాటు, రైతు పండించిన పంటకు క్వింటాల్‌కు 500 రూపాయలు చొప్పున బోనస్ ఇవ్వడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోబిన్ ఖాన్ స్పష్టం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం సమీపంలో రైతులతో టపాసులు పేల్చి, కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సగ్గు వెంకటి, సీనియర్ నాయకులు జావిద్ ఉద్దీన్, ధనుంజయ, సాయిబాబా గౌడ్, హైమద్ చౌదరి, ఇందిరా దేవి, ఎమ్మెల్ రాజు, హాజీ ఖాన్, బి రవి, ఆసానిఅనిల్, శివకుమార్, ఆసాని వేణు, సల్మాన్, రైతులు పాల్గొన్నారు.

గుండెపోటుతో లెక్చరర్ మృతి

నవతెలంగాణ-కోటగిరి



కోటగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం విషాద సంఘటన నెలకొంది, జువాలజీ లెక్చరర్‌గా పనిచేస్తున్న గోవర్ధనగిరి (49) అకస్మాత్తుగా కళాశాల గదిలో గుండెపోటు వచ్చింది. స్థానిక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం తీసుకొచ్చేలోపే మార్గమధ్యంలో చనిపోయినట్లు డాక్టర్ తెలిపి నట్లు అధ్యాపకులు తెలిపారు. వివరాల్లోకి వెళ్ళగా కళాశాలలో ప్రిన్సిపాల్, మిగతా అధ్యాపకుల పట్ల సఖ్యత లేకపోవడం, ప్రిన్సిపాల్‌కు అధ్యాపకులతో గొడవ జరిగిందని స్థానిక అధ్యాపకులు పేర్కొన్నారు. మృతునికి భార్య, కొడుకు, కుమారుడు ఉన్నట్లు పేర్కొన్నారు, నిజామాబాద్ నుండి విధులకు హాజరవుతున్నట్లు తోటి అధ్యాపకులు పేర్కొన్నారు.

బాల్య వివాహాలు, వాటి అనర్థాల గురించి తెలియాలి



మాట్లాడుతున్న కోఆర్డినేటర్ స్వప్న

నవతెలంగాణ-పోతంగల్

బాల్య వివాహాలు, అనర్థాల గురించి ప్రతి ఒక్క అమ్మాయికి తెలిసి ఉండాలని మహిళా సాధికారిక డిస్టిక్ కో ఆర్డినేటర్ స్వప్న అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం "బాల్ వివాహ్ ముక్తి భారత్ " పై అవగాహన సదస్సులో ఐసిడిఎస్, ఐడిపిఓ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వప్న మాట్లాడుతూ... అదేవిధంగా సమతుల్య ఆహారం తీసుకోవడం, సమాజంలో ఆడపిల్లల పట్ల గౌరవం పొందే విధంగా ఉండాలనే విషయాలు తెలుసుకోవాలని విద్యార్థినులకు వివరించారు. హెచ్ఎం సాయిలు మాట్లాడుతూ.... పాఠశాలలో ఉపాధ్యాయులందరూ విద్యార్థినిలపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తామన్నారు. తహసీల్దార్ మల్లయ్య మాట్లాడుతూ.. తను ఎప్పుడు అందుబాటులో ఉంటానని, ఎప్పుడైనా మహిళలకు ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తెస్తే, న్యాయపరంగా పరిష్కరిస్తామన్నారు.

మంత్రిని కలిసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



మంత్రిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్‌వాయి మండలంలోని నల్లవెల్లి, గౌరారం మేఘ్యా నాయక్ తండ పలు గ్రామాల్లో 22 కోట్ల రూపాయల నిధులతో నిర్మిస్తున్న డబుల్ రోడ్డు పనులకు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఇందల్ వాయి మండల కేంద్రంలోని తిర్మన్ పల్లి మాజీ ఎంపిటిసి చింతల కిషన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోర్ వెల్ రాజేందర్ రెడ్డి, సొసైటి డైరెక్టర్ బొక్క గంగాధర్, తదితరులు మంత్రిని కలిసి శాలువాతో సన్మానించి బొకే అందజేశారు. కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్‌తో పాటు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

రైతు పండుగను విజయవంతం చేయాలి

- మండల వ్యవసాయ అధికారిణి రమ్యశ్రీ

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

ప్రజా పాలన- ప్రజా విజయోత్సవాల్లో భాగంగా తెలంగాణ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో శనివారం మధ్యాహ్నం నిర్వహించే రైతు పండుగ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల వ్యవసాయ అధికారిణి రమ్యశ్రీ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనం వద్ద రైతు పండుగ బ్యానర్‌ను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారిని రమ్యశ్రీ మాట్లాడుతూ.. రైతు పండుగ వేడుకల్లో భాగంగా శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు మహబూబ్ నగర్ జిల్లా, అమిస్తాపూర్ లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే రైతు పండుగ మహాసభను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు వేదిక భవనంలో రైతులు వీక్షించే ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చి రైతు పండుగ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు రమేష్, కావ్య వ్యవసాయ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి సైన్స్ ఫెయిర్‌లో

- ప్రతిభ కనబరిచిన స్నేహ సొసైటీ అంధ విద్యార్థిని
- అభినందించిన స్నేహ సొసైటీ బృందం



విద్యార్థులను అభినందించిన స్నేహ సొసైటీ బృందం

నవతెలంగాణ-కంఠేశ్వర్

విజన్ ఎంపవర్‌మెంట్ జాతీయస్థాయిలో ఏర్పాటుచేసిన సైన్స్ ఫెయిర్‌లో ప్రతిభ కనబరిచి జిల్లా ఖ్యాతిని నలు దిశలా చాటి చెప్పడం ఎంతో సంతోషంగా ఉందని స్నేహ సొసైటీ నిర్వాహకులు, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు... దివ్యాంగులైనప్పటికి నైపుణ్యాన్ని గుర్తించి ప్రోత్సహిస్తే ఎన్నో అద్భుతాలు సృష్టిస్తారని వారు తెలిపారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మారుతీ నగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో జాతీయ స్థాయిలో విజన్ ఎంపవర్‌మెంట్ వారు ఏర్పాటు చేసిన సైన్స్ ఫేర్ తమ పాఠశాలకు చెందిన ఆస్మా అనే అంధ విద్యార్థిని జాతీయస్థాయిలో విత్తనాలు మొలకెత్తడం అనే అంశంపై ప్రదర్శించి అవార్డులు కైవసం చేసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని వారు తెలిపారు. ఈనెలలో నిర్వహించిన జిల్లా స్థాయి మానసిక దివ్యాంగుల క్రీడా పోటీల్లో సైతం భవిత, సాయి జాహ్నవి, అక్షయ, చెస్, షాట్‌పుట్, రన్నింగ్ పోటీల్లో గెలుపొంది రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం ఎంతో సంతోషంగా ఉందని స్నేహ సొసైటీ నిర్వాహకులు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పేర్కొన్నారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిన విద్యార్థులకు స్నేహ సొసైటీ తరఫున నగదుకు ప్రోత్సాహాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ ప్రిన్సిపల్ జ్యోతి, కార్యదర్శి ఎస్ సిద్దయ్య, వైస్ ప్రిన్సిపల్ రాజేశ్వరి, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

గణితంలో నైపుణ్యంకోసమే

గణిత ప్రతిభా పోటీలు

- తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో
- పాఠశాలల్లో మండల స్థాయి గణిత ప్రతిభా పోటీలు

నవతెలంగాణ-విలేకరుల బృందం

రెంజల్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభ పరీక్ష పత్రాలను మండల విద్యాశాఖ అధికారి కట్ట ఆంజనేయులు గణిత ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ ప్రతిభ పరీక్షుఎ మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల నుంచి ముగ్గురు విద్యార్థుల చొప్పున పాల్గొన్నారు. ఈ గణిత ఫోరం జిల్లా అధ్యక్షులు అరుణ్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెంజల్ జిల్లా పరిషత్ పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు భూమాయప్ప, పిఆర్టియు మండల అధ్యక్ష కార్యదర్శులు టి.సోమలింగం గౌడ్, కిషోర్ కుమార్, మండల గణిత ఉపాధ్యాయులు కృష్ణ, రాజేంద్రప్రసాద్, సాయికుమార్, జగదీష్, సిపి స్వప్న పాల్గొన్నారు.

నవీపేట్: మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో మండల స్థాయి గణిత ప్రతిభా పరీక్ష పేపర్లను ఎంఈఓ అశోక్, పిఆర్టియు జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి, మండల అధ్యక్షులు పెద్దోళ్ల భూమయ్య శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు గణితంలో మంచి నైపుణ్యం సాధించేందుకు మండలస్థాయి గణిత ప్రతిభ పరీక్షల నిర్వహిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రత్నకుమారి, జిల్లా గణిత ఫోరం ఆర్గనైజర్ సెక్రెటరీ పరమేశ్వర్, జిల్లా బాధ్యులు రమేష్, జ్ఞానేశ్వర్, గోపిడి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: టాలెంట్ టెస్టులలో పాల్గొనడం ద్వారా మంచి జ్ఞానాన్ని అభివద్ధి చేసుకోవచ్చని మండల గణిత ఫోరం అధ్యక్షులు బుస కృష్ణ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో శుక్రవారం మండల స్థాయి గణిత టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా కృష్ణ కుమార్ మాట్లాడుతూ ప్రతియేటా మండల స్థాయిలో గణితఫోరం ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తూ గణితంలో విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామన్నారు. టాలెంట్ టెస్ట్ తెలుగు మాధ్యమంలో కోన సముందర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన నిఖిల్ ప్రథమ స్థానం పొందగ, కమ్మర్ పల్లి జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన శ్యామల రెండవ స్థానం, అదే పాఠశాలకు చెందిన దేవి ప్రియ, భావనలు మూడోస్థానం కైవసం చేసుకున్నారు. ఆంగ్ల మాధ్యమ విభాగంలో కమ్మర్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎండి శభాసాదియా ప్రథమ స్థానం సాధించగా, రెండవ స్థానం బషీరాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన గంగోత్రి, చౌట్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన రష్మిత మూడవ కైవసం చేసుకున్నారు. విజేతలకు ఫోరం ఆధ్వర్యంలో బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉప్లూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజారామ్, ఆయా పాఠశాల గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాల్కొండ: గణితంలో విద్యార్థులు మెళకువలు నేర్చుకుని ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ తెలిపారు. టిఎంఎఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో బాల్కొండ మండల స్థాయి మ్యాథ్స్ టాలెంట్ టెస్టును శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈవో బట్టు రాజేశ్వర్ మాట్లాడుతూ ఇటువంటి పరీక్షలు విద్యార్థుల్లో నైపుణ్యాన్ని వెలికి తీస్తాయని పేర్కొన్నారు. పరిషత్, రెసిడెన్షియల్, తెలుగు మీడియం, ఇంగ్లీష్ మీడియం విభాగాల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందిన 9 మంది విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. వీరందరూ డిసెంబర్ 11న నిజామాబాద్‌లో జరిగే జిల్లా స్థాయి మ్యాథ్స్ టాలెంట్ టెస్టులో పాల్గొనాల్సి ఉంటుందని అన్నారు. గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ రాబోవు జయంతిని పురస్కరించుకుని పాఠశాలలో విద్యార్థులకు మండల స్థాయి గణిత శాస్త్ర ప్రతిభ పోటీలను నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను మండల విద్యాశాఖ అధికారి అందజేశారు. కార్యక్రమంలో టి ఎం ఎఫ్ మండల అధ్యక్షులు ఎం.ప్రశాంత్ కుమార్, ప్రధాన కార్యదర్శి కె. విద్య, ఉపాధ్యక్షులు పి. గోపి, పి ఆర్ టి యు మండల అధ్యక్షుడు వేల్పూరు శ్రీనివాస్, వివిధ పాఠశాల నుంచి విచ్చేసిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందించిన ప్రిన్సిపాల్

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మ్యాథ్స్ టాలెంట్ పరీక్షలో, బాల్కొండ మండల స్థాయిలో టీజీఎంఎస్ స్కూల్ నుండి ప్రథమ, ద్వితీయ, తతీయ స్థాయిలో ర్యాంక్స్ సాధించిన సహస్రశోభిత, అశ్విని, గంగోంత్రి విద్యార్థినిలను మండల విద్యాధికారి బట్టు రాజేశ్వర్, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ప్రశాంత్ అభినందనలు తెలియజేశారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ప్రసాద్ ర్యాంక్ సాధించిన విద్యార్థులను అభినందించారు. టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థులను తీర్చిదిద్దడంలో ప్రముఖ పాత్ర వహించిన గణిత ఉపాధ్యాయులు భీమరాజ్, శ్రీకాంత్‌ను ప్రిన్సిపాల్ అభినందించారు.

ఏర్గట్ల: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు మండల స్థాయి గణిత ప్రతిభా పోటీలను శుక్రవారం నిర్వహించారు. ఎంఈఓ ఆనంద్ రావ్ మాటా డుతూ... విద్యార్థులకు ప్రతిభా పోటీలను నిర్వహించడం అభినందనీయమని, ఇలాంటి అవకాశాలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలని అన్నారు. పోటీల్లో అస్నియా భానుకు ప్రథమ బహుమతి(ఏర్గట్ల), ద్వితీయ బహుమతి సతీష్ (తడపాకల్)తతీయ బహుమతి పూజిత (గుమ్మిర్యాల్), రెసిడెన్షియల్ విభాగంలో నందిని, కల్యాణి(కేజీబీవీ) గెలుపొందినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కృష్ణాచారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



బాల్కొండ: విద్యార్థులను అభినందిస్తున్న మండల విద్యాశాఖ అధికారి



నవీపేట్‌లో..



ఏర్గట్లలో..

నాణ్యతతో కూడిన పౌష్టికాహారాన్ని అందించాలి

- ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి



మధ్యాహ్న భోజనం పరిశీలిస్తున్న ఎంపీడీవో

పాఠశాలలో విద్యార్థులకు నాణ్యతతో కూడిన పౌష్టికాహారాన్ని అందించాలని ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తహసిల్దార్ ఆంజనేయులు, మండల విద్యాధికారి ఆంధ్రయ్యతో కలిసి సందర్శించారు. పాఠశాలలో ఉపాధ్యాయుల పనితీరు, ఇప్పటివరకు సిలబస్ పూర్తయిన వివరాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు పసుపుల సాయన్నను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం మధ్యాహ్న భోజనం, మధ్యాహ్న భోజనం మెనూ చార్ట్‌ను, విద్యార్థులు భోజనం చేస్తున్న ఆహార పదార్థాలను పరిశీలించారు. తహసిల్దార్ ఆంజనేయులు స్వయంగా విద్యార్థుల కోసం సిద్ధం చేసిన మధ్యాహ్న భోజనాన్ని భుజించి రుచి, నాణ్యతను పరిశీలించారు. భోజనం చేస్తున్న విద్యార్థులతో మాట్లాడి మధ్యాహ్న భోజనం ఎలా ఉంది? మెనూ ప్రకారం భోజనాన్ని అందిస్తున్నారా? భోజనంతో పాటు గుడ్డు ఎప్పుడు ఇస్తున్నారు? అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన రుచికరమైన భోజనాన్ని అందించాలన్నారు. పరిశుభ్రమైన వాతావరణంలో విద్యార్థులకు భోజనాన్ని తయారు చేయాలని మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు. పాఠశాలకు అందించే మధ్యాహ్న భోజనం సరుకుల్లో నాణ్యత లేకపోతే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని స్పష్టం చేశారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించే విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవనిపేర్కొన్నారు.

మధ్యతరగతి వర్గాల సమస్యలను పరిష్కరించాలి

- డిఎస్‌పి ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతి

నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో వన్నెల్ (బీ) ఎక్స్ రోడ్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మసమాజ్ పార్టీ బాల్కొండ మండల అధ్యక్షులు నిశాంత్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో 90శాతం పైన పేద, మధ్యతరగతి వర్గాలైన బిసి, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ ప్రజలు ఉన్నారని అన్నారు. దాదాపు ఒక కోటి కుటుంబాలు ఉన్నాయని తెలిపారు. నేడు వీరు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రధానంగా విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు ఈ 5 సమస్యలను పరిష్కరించడం ద్వారా తెలంగాణ ప్రజలంతా సుఖసంతోషాలతో శాంతి సామరస్యాలతో జీవిస్తారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముందు ఐదు డిమాండ్స్ పరిష్కరించాలని కోరారు. ప్రజలందరికీ కేజీ నుంచి పీజీ వరకు నాణ్యమైన ఉచిత విద్యను అందించాలన్నారు. ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత వైద్యం అందించి సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించి ప్రాణాలను కాపాడాలని తెలిపారు. ప్రజలందరికీ చేసుకోవడానికి ఉపాధి కల్పించాలన్నారు. తద్వారా వారి ఆర్థిక స్థితిని మెరుగు పరచాలని తెలిపారు. అర్హులైన వారందరికీ సాగునీటి సౌకర్యంతో ఒక ఎకరం వ్యవసాయ భూమిని ఇవ్వాలని, 200 గజాల స్థలంతో నాలుగు గదుల ఇల్లును నిర్మించి ఇవ్వాలని, ఈ ఐదు పథకాలకు పూలే, అంబేద్కర్, సాహు మహారాజ్, కాన్షిరాం ల పేర్లు పెట్టి ప్రభుత్వం పగడ్బందీగా అమలుచేయాలని కోరారు. ఈ డిమాండ్లు అమలు చేయాలని తహశీల్దార్ శ్రీధర్ కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో డిఎస్‌పి జిల్లా నాయకులు మురళి, మండల నాయకులు హరప్ప, ఆత్మ గౌరవ్, రాజేందర్, ప్రణయ్, మధుకర్, నితీష్, శేఖర్, రంజీత్, కార్తిక్, రోహిత్, నవీన్ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

మంత్రి కోమటిరెడ్డిని సన్మానించిన తాడేం మాజీ సర్పంచ్

నవతెలంగాణ-మోపాల్

ఇందల్వాయి మండలం నల్లవెల్లిలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడానికి వచ్చిన సందర్భంగా ఇందల్వాయి టోల్ గేట్ వద్ద ఆర్అండ్‌బి మరియు సినీమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని మండలంలోని తాడేం మాజీ సర్పంచ్ కూచన్‌పల్లి జలంధర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.

నేటి ప్రభుత్వ పాఠశాలల బంద్‌ను విజయవంతం చేయండి

- ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా శనివారం జరిగే ప్రభుత్వ పాఠశాలల బంద్ ను విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురామ్, పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు బి.రఘురామ్, జన్నారపు రాజేశ్వర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఫుడ్ పాయిజన్ తో 51 మంది విద్యార్థులు చనిపోయారని అన్నారు. ముఖ్యంగా గురుకుల, కేజీవిపి, ఆశ్రమ పాఠశాలు, ప్రభుత్వ స్కూల్స్‌లో తరచుగా ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్నాయని అన్నారు. నాణ్యమైన పోషక ఆహారం పెట్టడటం లేదని, సంబంధిత విద్యాశాఖ అధికారులు నిత్యం పర్యవేక్షించాలని, ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం సరైంది కాదని తెలిపారు. ఫుడ్ పాయిజన్ తో చనిపోయిన విద్యార్థులకు ఎక్స్గ్రేషియా ప్రకటించి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. నేడు జరిగే బంద్‌కి విద్యార్థులు విద్యార్థి తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి విఘ్నేష్, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు నరేందర్, ఏఐఎస్ఏప్ నాయకులు కుషాల్, పిడిఎస్‌యు ఆర్మూర్ డివిజన్ అధ్యక్షులు ప్రిన్స్, పిడిఎస్‌యు జిల్లా నాయకులు మనోజ్, రాహుల్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-ఏర్గట్ల

మండలకేంద్రానికి చెందిన గాండ్ల నాగయ్య కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించారు. నిరుపేద కుటుంబం కావడంతో విషయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కోపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డికి తెలిపారు. స్పందించిన ఆయన బాధిత కుటుంబానికి తనవంతుగా 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పంపించారు. శుక్రవారం కాంగ్రెస్ నాయకులు నాగయ్య కుటుంబానికి డబ్బులను అందజేశారు. కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రేండ్ల రమేష్, మండల మైనార్టీ అధ్యక్షులు మునిరొద్దీన్, నాయకులు రొక్కెడ సంజీవ్, సున్నపు శ్రీను, ఎండి అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చొరవతో ఎత్తిపోతల పథకం మోటార్ల మరమ్మతులు

- సాగునీటి కోసం పరికరాలను కొనుగోలు చేసిన రైతులు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కందకుర్తి ఎత్తిపోతల పథకం రెండవ స్టేజి వద్ద ఇటీవల రెండు మోటార్లను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించడంతో ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి దృష్టికి రైతులు తీసుకువెళ్లారు. ఆయన వెంటనే స్పందించి అలీ సాగర్ ఎత్తిపోతల పథకం టెక్నీషియన్లకు మరమ్మతులు జరిపించాలని ఆదేశాలు ఇచ్చారు. వెంటనే టెక్నీషియన్లు అక్కడికి చేరుకొని మరమ్మత్తు పనులను ప్రారంభించారు. అవసరమైన పరికరాలను రైతులు తీసుకురావాలని చెప్పడంతో, నీల గ్రామానికి చెందిన రైతులందరూ కలసి బ్రేకర్‌ను కొనుగోలు చేసి తీసుకువచ్చారు. రెండవ స్టేజ్ వద్ద దొంగిలించబడ్డ కాపర్ వైర్లతో పాటు ఇతర పరికరాలను అమర్చారు. రెండు రోజుల్లో కందకుర్తి ఎత్తిపోతల పథకం రెండవ స్టేజి ప్రారంభం కానున్నట్లు వారు పేర్కొన్నారు. దీంతో వరి పంటతో పాటు శనగ, పొగాకు పంటలకు సాగునీరు అందే అవకాశం ఉందని రైతుల పేర్కొన్నారు.


ప్రేమ్ లాల్‌కు అవార్డు రావడం అభినందనీయం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఇటీవల రాష్ట్రస్థాయిలో సర్వేపల్లి రాధాకృష్ణన్ అవార్డు పొందిన కవి, రచయిత సామాజిక రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రేమ్‌లాల్ అభినందన సభ ఏర్పాటు చేసి అందులో శాలువా జ్ఞాపకతో ఘనంగా సన్మానించారు. స్వరాంజలి అధ్యక్షుడు వేముల శేఖర్ సన్మానించి మాట్లాడారు. ప్రేమ లాల్ చేస్తున్న కృషికి గుర్తింపుగా అవార్డు లభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ స్ఫూర్తితో ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేయాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

దీక్ష దివస్‌కు తరలివెళ్లిన బీఆర్ఎస్ శ్రేణులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి



రెంజల్: దీక్షాదివస్‌కు వెళ్తున్న మండల నాయకులు

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన దీక్ష దివాస్ కార్యక్రమానికి మండలంలోని ఆయా గ్రామాల నుండి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రేగుంట దేవేందర్ ఆధ్వర్యంలో వాహనాల్లో జిల్లా కేంద్రానికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా రేగుంట దేవేందర్ మాట్లాడుతూ నవంబర్ 29 తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన చారిత్రాత్మక రోజు అని అన్నారు. కేసిఆర్ సచ్చుడో... తెలంగాణ వచ్చుడో అంటూ 2009, నవంబర్ 29న తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమ నేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించిన రోజన్నారు. ఆనాటి నుండి ప్రతి సంవత్సరం నవంబర్ 29న దీక్షా దివస్ చేపడుతున్నట్లు తెలిపారు. దీక్ష దివాస్‌కు తరలి వెళ్ళిన వారిలో రాష్ట్ర నాయకులు బద్దం చిన్నారెడ్డి, లుక్క గంగాధర్, పెరుమాండ్ల రాజా గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మలావత్ ప్రకాష్, మండలంలోని ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

రెంజల్: నిజామాబాద్‌లో ఏర్పాటుచేసిన దీక్షా దివస్ కార్యక్రమానికి మండలం నుంచి బీఆర్ఎస్ పార్టీ నాయకులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శేషు గారి భూమారెడ్డి, రఫీక్, కందకుర్తి మాజీ ఎంపీటీసీ అసాద్, తెలంగాణ శంకర్, ఎండి మౌలానా, గోపాల్ రెడ్డి, తిరుపతిబుజ్జి, తిరుపతి రాము, తదితరులు ఉన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-లింగంపేట్


చెక్కును అందజేస్తున్న మండల కాంగ్రెస్ అధ్యక్షులు

లింగంపేట మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన పలువురికి శుక్రవారం ముఖ్యమంత్రి సహయ నిధి చెక్కులను మండల కాంగ్రెస్ అధ్యక్షులు బుర్ర నారగోడు చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు పార్టీలకు అతీతంగా సానుకూలంగా స్పందించి బాధితులకు చెక్కులు మంజూరు చేయిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బుర్ర నారా గౌడ్ వంజరి ఎల్లమయ్య దురిశెట్టి అశోక్ సాయికుమార్ అట్టెం శీను కుదిస్ రాజు నగేష్ కిరణ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

నాణ్యమైన భోజనం పెట్టాలి

నవతెలంగాణ-కామారెడ్డి


భోజనశాలను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

కామారెడ్డి పట్టణంలోని 6వ వార్డులోని సారంపల్లిలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలను కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్, గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్‌రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇబ్బంది కలగకుండా చూడాలనేదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్దేశమని, విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని పెట్టాలని పాఠశాల సిబ్బందిని ఆదేశించారు, మెనూ ప్రకారం ఆకు కూరలు, కూరగాయలు, గుడ్లు, పప్పు, ఉండేటట్టు చూడాలని, మంచినీటి సౌకర్యం కూడా ఉండేటట్టు చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ ఆకుల రూప, పాత శివ కృష్ణమూర్తి, చాట్ల వంశీకృష్ణ, పిడుగు మమతా సాయిబాబా, పాఠశాల ప్రిన్సిపాల్, అమర్ సింగ్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.


పిట్లం: మాట్లాడుతున్న చైర్మన్ నాగిరెడ్డి


ఎల్లారెడ్డి : మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు


రామారెడ్డి సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు


తాడ్వాయిలో...

కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ

నవతెలంగాణ- విలేఖరుల బృందం

పిట్లం : మండలంలోని చిన్నకొడప్‌గల్ సింగిల్ విండో కార్యాలయంలో శుక్రవారం రైతు పండుగను చైర్మన్ నాగిరెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ నాగిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు సహకార సంఘంలో రైతు పండగ నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సంఘ పరిధిలోని ఆయా గ్రామాల రైతుల వరి ధాన్యం సేకరించినట్టు తెలిపారు. ప్రభుత్వ ప్రకటన మేరకు సన్న రకం వరి ధాన్యమునకు 500 రూపాయల బోనస్ అందజేస్తున్నట్లు తెలిపారు. కొందరు రైతుల పేర్లు, ఆధార్, అకౌంట్, తప్పులు ఉన్న రైతుల మిగిలిన రుణాలన్నింటిని త్వరలో మాఫీ చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించినందున ఎవ్వరు కూడా దిగులు చెందాల్సిన అవసరం లేదని ఆయన వివరించారు. నూతన సభ్యులకు సైతం రుణాలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు , మాజీ డిసిసిబి డైరెక్టర్ చింతల సాయి రెడ్డి , రైతులు సంఘ సీఈవో హనుమా గౌడ్ తదితరులు

సదాశివ నగర్ : తెలంగాణ రాష్ట్రం వరి ధాన్యం పండించుటలో నెంబర్ వన్ నిలవడంతో రైతు పండుగ నిర్వహిస్తున్నట్లు అడ్లూర్ ఎల్లారెడ్డి సొసైటీ చైర్మన్ మర్రి సదాశివరెడ్డి సీఈఓ కడెం బైరయ్యలు తెలిపారు. ఈ సందర్భంగా వారు రైతు పండుగను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బత్తుల రాములు బక్కన్న గారి భాస్కర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

ఎల్లారెడ్డి : రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పాలన విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా రైతు పండుగ వేడుకలను రైతులతో కలిసి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి మిఠాయిలు పంచుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత, మాజీ జెడ్పీటీసిలు ఉషా గౌడ్,గయాజుద్దీన్, మాజీ ఎంపీటీసీ శకావత్ అలీ, సొసైటీ డైరెక్టర్ సుఖేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

రామారెడ్డి : మండల కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రైతులను రాజు చేయాలనే దృఢ సంకల్పంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందని, సన్న రకం వడ్లు విక్రయించిన రైతుల ఖాతాలో బోనస్ జమ చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి లక్ష్మా గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్లు ప్రవీణ్ గౌడ్, సామల శీల సాగర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రైఫ్, బట్టు సత్యం, బండి ప్రవీణ్, నామాల రవి, గొల్లపల్లి కిషన్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

లింగంపేట్ : లింగంపేట్ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా రైతు పండగ వేడుకలను లింగంపేట్ మండల అధ్యక్షులు బుర్ర నారా గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించి సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర నారా గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంజరి ఎల్లమ్మయ్య అశోక్ సాయి కుమార్ రాజు నగేష్, ప్రసాద్, కుద్దూస్, ఇబ్రహీం, సంగమేశ్వర్, ప్రదీప్, కిరణ్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

మద్నూర్ : ఈనెల 30న నిర్వహించే రైతు పండుగ సంబరాలను మద్నూర్ సింగిల్ విండో ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్టు విండో చైర్మన్ శ్రీనివాస్ పటేల్, విండో కార్యదర్శి జె.బాబురావు మద్నూర్ మార్కెట్ కమిటీ ఆవరణంలో విలేకరులతో మాట్లాడుతూ శుక్రవారం తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రైతు ప్రభుత్వం అని రైతులకు రుణమాఫీ రైతు భరోసా వరి ధాన్యానికి 500 బోనస్ మద్దతు ధరలతో పంటల కొనుగోలు రైతు సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. నేడు జరిగే రైతు పండుగ ఘనంగా జరుపుకోవడానికి రైతులు ఉత్సాహంగా పాల్గొనాలని కోరారు ఈ విలేకరుల సమావేశంలో ఏఎంసీ చైర్మన్ సౌజన్య రమేష్ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్ పాలకవర్గం సభ్యులు కాంగ్రెస్ పార్టీ పెద్దలు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

తాడ్వాయి : మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసినట్టు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జూకంటి వెంకటరెడ్డి శుక్రవారం తెలిపారు. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన మాటకు కట్టుబడి సన్న రకం వరి ధాన్యంకు రూ.500 బోనస్ రైతుల ఖాతాలో జమ చేస్తూ మాట నిలబెట్టు కున్నదని గుర్తు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త షౌకత్ అలీ, మాజీ సర్పంచ్ బండారి సంజీవులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబిర్ శ్యామ్ రావు, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ మేకల రాజు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జక్కుల రాజిరెడ్డి, రాజేందర్ రావు, గఫూర్ బలవంతరావు, కార్యకర్తలు ఉన్నారు.

గాంధారి : మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా రైతు పండుగ వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించి, సీఎం చిత్రపటానికి పాలాభిషేకం శుక్రవారం చేశారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ బండారి పరమేశ్వర్ మాట్లాడుతూ.. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన మాటకు కట్టుబడి సన్న రకానికి రూ.500 బోనస్ ఇస్తుందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోహన్ నాయక్, మాజీ జెడ్పిటిసి సభ్యుడు శంకర్ నాయక్, గాంధారి మాజీ సర్పంచ్ మమ్మాయి సంజీవ్ యాదవ్, మాజీ ఎంపిటిసి సభ్యులు తూర్పు రాజు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆర్టీసీ డిపోలో ఉల్లాసంగా వనభోజనాలు


బహుమతులు అందజేత

నవతెలంగాణ-బాన్సువాడ(నసురుల్లాబాద్)

నిత్యం బస్సుల్లో ప్రయాణిస్తూ.. డిపోల్లో మరమ్మతులు చేస్తూ తీరిక లేకుండా గడిపే ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్ సిబ్బంది రిలీఫ్ కోసం సంస్థ వినూత్నంగా వనభోజనాల కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని బాన్సువాడ ఆర్టీసీ బస్సు డిపో మేనేజర్ ఆర్ సరితా దేవి తెలిపారు. శుక్రవారం బాన్సువాడ ఆర్టీసీ బస్సు డిపో పరిధిలో రాష్ట్ర ఆర్టీసీ యాజమాన్యం ఆదేశాల మేరకు నేడు బస్ డిపోలో వనభోజనాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ జిల్లా ఆర్టీసీ డిప్యూటీ రీజినల్ మేనేజర్ సరస్వతి, శంకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్టీసీ డిపో మేనేజర్ సరితా దేవి మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల ఒత్తిడికి లోను కాకుండా ఉండేందుకై కార్యక్రమం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆర్టీసీ కార్మికులు సంస్కృతి కార్యక్రమాలు ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారని తెలిపారు. ఇందులో ఆర్టీసీ కార్మికులకు రీజినల్ మేనేజర్ సరస్వతి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బస్వంత్, కిష్టయ్య, కృష్ణ, జగదీష్, రాజారాం, ఆర్టీసీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

హింసకు గురైతే 181కి ఫోన్ చేయండి

నవతెలంగాణ-తాడ్వాయి

స్త్రీ హింస వ్యతిరేక దిన పక్షోత్సవంలో భాగంగా శుక్రవారం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఐ సి ఎస్ ఆర్ డి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు సోలంకి రవళి ఆధ్వర్యంలో నిర్వహించారు. హింస, దాడులకు గురైతే 181కి సమాచారం అందించి సహకారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సయ్యద్ యూసుఫ్ హుస్సేన్ ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పార్టీ కోసం పనిచేసిన వారికి పదవులు

- బీర్కూల్ మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారోత్సవంలో పోచారం

నవతెలంగాణ-నసురుల్లాబాద్

పార్టీ కోసం కష్టపడి పనిచేస్తే పదవులు ఇంటికే పరుగులు తీస్తూ వస్తాయని, దీన్ని గుర్తెరిగి ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో పనిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారుడు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం బాన్సువాడ నియోజకవర్గం పరిధిలోని బీర్కూర్ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ పదవి ప్రమాణ స్వీకారణ కార్యక్రమంలో పాల్గొన్నారు. నేడు బీర్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్గా దుర్గం శ్యామల చైర్మన్ పదవికి ప్రమాణ స్వీకారం చేశారు చైర్మన్ తో పాటు వైస్ చైర్మన్ 13 మంది పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి వర్ని కోటగిరి బాన్సువాడ నసురుల్లాబాద్ కామారెడ్డి జిల్లా వివిధ మండలాల నుంచి భారీ ఎత్తున నాయకులు, కార్యకర్తలు వచ్చారు.

బాల్యవివాహాలను కలిసికట్టుగా అరికడదాం

నవతెలంగాణ-రామారెడ్డి

బాల్య వివాహాల ద్వారా అనేక అనర్థాలు ఉన్నాయని రామారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు సురేష్ అన్నారు. కావున కలిసికట్టుగా వాటిని అరికడదామని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బాల్యవివాహాలపై ఆరోగ్య సిబ్బందికి శుక్రవారం అవగాహన కల్పించారు. బాల్యవివాహాలను అరికట్టవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. గ్రామంలోని ప్రధాన వీధిలో కూడా బాల్యవివాహాల నిర్మూలన కోసం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాలల సింహగర్జనకు తరలిరండి

- డివిజన్ అడక్ కమిటీ సభ్యులు పరశురాం

నవతెలంగాణ-బిచ్కుంద

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు మాలల ఉనికిని చాటేందుకు డిసెంబర్ 1న హైదరాబాద్ లో నిర్వహిస్తున్న మాలల సింహగర్జనకు పెద్ద ఎత్తున తరలిరావాలని డివిజన్ కమిటీ సభ్యులు పరశురాం అన్నారు. బిచ్కుంద మండల కేంద్రంలో విలేకరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాల కులస్తుల ఐక్యత చాటేందుకు కొన్ని రోజులుగా గ్రామాల్లో సమావేశాలు ఏర్పాటు చేసి చైతన్య పరుస్తున్నట్టు తెలిపారు. జుక్కల్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి స్వచ్ఛందంగా మాలలు అందరూ ఎవరి దగ్గర డబ్బులు ఆశించకుండా మేము సైతం మంచి కార్యక్రమానికి సమిదలవుతామని తమ సొంత ఖర్చులతో 151 వాహనాలలో మాల సింహ గర్జనకు తరలి వెళుతున్నట్లు ఆయన తెలిపారు. అడక్ కమిటీ సభ్యులు పీరయ్య దడిగి మాజీ సర్పంచ్ మదన్ గంగారం కాంబ్లే మిలింద్ ఉన్నారు.

టీపీసీసీ అధ్యక్షున్ని కలిసిన మాజీ సర్పంచ్

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని తిర్మన్‌పల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ముదుపు బాల్ రెడ్డి శుక్రవారం గాంధీభవనంలో టి పి సి సి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి నట్టు తెలిపారు. గ్రామంలో పార్టీ బలోపేతానికి చేస్తున్న కృషిపై వివరించినట్టు తెలిపారు.

దీక్ష దివస్‌కు తరలిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని వివిధ గ్రామాల నుండి శుక్రవారం దీక్ష దివస్‌కు బీఆర్ఎస్ నాయకులు కామారెడ్డికి తరలి వెళ్లారు. కామారెడ్డిలోని సత్యగార్డెన్‌లో నిర్వహించిన కార్యక్రమానికి వెళ్లారు. నాయకులు శీను నాయక్ మరికంటి బుచ్చన్న, గుండ్రెడ్డి రాజు, నల్లవెల్లి, రాజిరెడ్డి, సాయిరెడ్డి, బత్తిని తిరుపతి, నరసాపురం చిన్న లింగం, సుధాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

టీఎన్‌జీఓస్ ఎల్లారెడ్డి తాలూకా యూనిట్ నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

టీఎన్జీవోస్ ఎల్లారెడ్డి తాలూకా యూనిట్ నూతన కార్యవర్గం ఎన్నిక శుక్రవారం జిల్లా అధ్యక్షులు నరాల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర కమిటీ సూచనల మేరకు ఎన్నికల అధికారి సాయిలు సమక్షంలో నిర్వహించినట్లు తెలిపారు. ఈ ఎన్నికలో ఎల్లారెడ్డి యూనిట్ నూతన అధ్యక్షులుగా ఎల్ మహిపాల్, కార్యదర్శిగా శ్రవణ్, కోశాధికారిగా రవీందర్, ఉపాధ్యక్షులుగా రాజా గౌడ్,శ్రీకాంత్,వసంత లక్ష్మి,జాయింట్ సెక్రటరీలుగా సంతోష్ రెడ్డి,అభినవ్ కుమార్, స్వాతి,ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.కృష్ణ,పబ్లిక్ కార్యదర్శులుగా శంకరయ్య,ఈసీ మెంబర్లుగా ప్రశాంత్ కుమార్,శారద,శరత్ చంద్ర ప్రసాద్,రవీందర్ లను ఏకాగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మహిపాల్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలలో తన వంతు పాత్రతో సహాయ సహకారాలు అందిస్తూ ఎల్లప్పుడూ అందరికీ అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ కార్యదర్శి నాగరాజు,జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు చక్రధర్, కోశాధికారి దేవరాజు, పోచయ్య,శ్రవణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఫోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

నవతెలంగాణ-గాంధారి

మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం, కామారెడ్డి జిల్లా పోలీసు శాఖ సంయుక్తంగా ఫోక్సో చట్టంపై గాంధారి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు శుక్రవారం సదస్సు నిర్వహించారు. బాల్య వివాహాలు చేస్తే జరిగే అనర్థాలు, ఫోక్సో చట్టం డ్రగ్స్ మానవుల అక్రమ రవాణా తదితర చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శిశు సంక్షేమ శాఖ అధికారులు మోహన్ నాయక్ వీణ మాట్లాడుతూ నిరక్షరాస్యత కారణంగా గాంధారి మండలంలో ఎక్కువగా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. చట్టాలపై విద్యార్థినులు విద్యార్థులు అవగాహన పెంచుకొని జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గడ్డం గంగారం, శిశు సంక్షేమ శాఖ పోలీస్ శాఖ అధికారులు వీణ, మోహన్ నాయక్ ,రాజేందర్ అధ్యాపకులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై కళా ప్రదర్శన

నవతెలంగాణ-లింగంపేట్

ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలపై శుక్రవారం మండల కేంద్రంలో తెలంగాణ సాంస్కృతి కళాబృందం కళా ప్రదర్శన నిర్వహించింది. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ఆడిపాడుతూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాబృందం సభ్యులు మహేందర్ నాగరాజు విఠల్ రెడ్డి ప్రశాంత్ పోశెట్టి సవిత లత మండల కాంగ్రెస్ అధ్యక్షులు బుర్ర నారా గౌడ్ వంజరి అశోక్ రాజు నగేష్ ప్రసాద్ బైరయ్య తదితరులున్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని కృష్ణాజివాడి గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు మాలెపు సాయిలు తండ్రి ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ శుక్రవారం పరామర్శించారు. బాధిత కుటుంబానికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ నల్లవెల్లి కపిల్ రెడ్డి, మాజీ మండల వైస్ ప్రెసిడెంట్ ముదాం నర్సింలు, పోలీస్ గోపాల్ రావు, తదితరులు పాల్గొన్నారు.

35 ఏళ్లుగా కాంగ్రెస్‌లోనే

- ఏఎంసీ చైర్మన్ సౌజన్య రమేష్

నవతెలంగాణ-మద్నూర్


మాట్లాడుతున్న ఏఎంసీ చైర్మన్

జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హనుమంతు షిండే గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడిన మాటలు నిరాధారమైనవని మద్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సౌజన్య రమేష్ అన్నారు. తమ కుటుంబం 35 ఏండ్లుగా కాంగ్రెస్‌లోనే కొనసాగుతుందని, సర్పంచ్, వైస్ సర్పంచ్, వార్డు మెంబర్‌లుగా పోటీ చేసి గెలిచినట్టు తెలిపారు. శుక్రవారం మద్నూర్ మార్కెట్ కమిటీ ఆవరణంలో విలేకరుల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతిభను చూసి మా కుటుంబానికి మద్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి అప్పగించారని అన్నారు. వైస్ చైర్మన్ పరమేష్ పటేల్ మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్యే షిండే అనేక అవినీతికి పాల్పడినట్టు ఆరోపించారు. ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావుపై చేసిన ఆరోపణలపై ఆధారాలు ఉంటే బయట పెట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ పరమేష్ పటేల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధరాస్ సాయిలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విట్టల్ గురూజీ పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే ఆరోపణలు అర్థరహితం..

జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హనుమంత్ షిండే.. ఎమ్మెల్యేపై ఆరోపణలు అర్థరహితమని నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని మండల యువజన కాంగ్రెస్ నాయకులు హనుమంతు యాదవ్ ఆరోపించారు. మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. నిజాయితీగా పేదింటి ఎస్సీ మహిళకు మార్కెట్ కమిటీ అప్పజెప్పిన ఘనత ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావుకు ఉందని, అనేక అవినీతి చేసిన చరిత్ర షిండేది అని ఆరోపించారు.

కార్యాలయం ఇక్కడ అధికారులు అక్కడ..

- ఆర్‌డబ్ల్యూఎస్‌శాఖ తీరు
- మద్నూర్‌లో కార్యాలయాలు ఉంటే బిచ్కుందలో డ్యూటీ చేస్తున్న అధికారులు

నవతెలంగాణ-మద్నూర్


హాజరైన కింది స్థాయి అధికారులు

మద్నూర్ మండల కేంద్రంలో గల ఆర్డబ్ల్యూఎస్ శాఖలో ఎప్పుడు చూసినా అధికారుల కుర్చీలు ఖాళీగానే దర్శనమిస్తున్నాయి. ఈ శాఖలో పనిచేసే కిందిస్థాయి ఉద్యోగ సిబ్బంది కార్యాలయంలో ప్రతిరోజు దర్శనమిస్తున్నారు. ఆర్డబ్ల్యూఎస్ శాఖ కార్యాలయం మద్నూర్ పేరున ఉన్నప్పటికీ ఇక్కడ ఎలాంటి అధికారిక పనులు జరగడం లేదని ఆరోపణలు. మద్నూర్లో ఎలాంటి అధికారికంగా పనులు జరగడం లేక మండల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఎలాంటి సమాచారం అడగాలన్న అధికారులు ఉండలేకపోతున్నారు. ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళ్తారో ఎవరికి చిక్కరు దొరకరు ఇలాంటి పరిస్థితి ఆర్డబ్ల్యు శాఖలో కొనసాగుతుంది. నవతెలంగాణ శుక్రవారం కార్యాలయానికి వెళ్ళగా అధికారులకు కుర్చీలు ఖాళీగానే దర్శనం ఇచ్చాయి. కిందిస్థాయి సిబ్బంది ఖాళీగానే కూర్చున్నారు. ఇక్కడికి అధికారులు రారా అని అడుగుతే వస్తారు సార్ ఎప్పుడైనా వస్తారు ఎప్పుడైనా వెళ్తారు అనే సమాధానం వస్తుంది. మద్నూర్‌లో కార్యాలయం ఉంటే బిచ్కుందలో అధికారులు ఏ విధంగా విధులు నిర్వర్తిస్తారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కార్యాలయం ఉన్న చోటనే అధికారులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని మండల వాసులు కోరుతున్నారు.

ఫర్టిలైజర్ దుకాణాలు తనిఖీ



నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

నాగిరెడ్డిపేట్ మండలం కేంద్రంలో గల ఫర్టిలైజర్ దుకాణం శుక్రవారం రోజు ఎల్లారెడ్డి ఏడిఏ రత్నం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి రైతుకు మందులు కొనుగోలు చేసిన రసీదు ఇవ్వాలని ఫర్టిలైజర్ దుకాణదారులను ఆదేశించారు. నాణ్యమైన విత్తనాలు రైతులకు ఇవ్వాలని సూచించారు. ఆమె సాయికిరణ్ తదితరులున్నారు.

బడి బయట పిల్లల గుర్తింపు

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని ఉప్పల్వాయి గ్రామ పరిసరాల్లో ఇటుక పట్టీల్లో పనిచేస్తున్న కార్మికుల బడి ఈడు పిల్లలను శుక్రవారం సిఆర్పి మహమ్మద్ సర్వే నిర్వహించి 10 మంది పిల్లలను గుర్తించారు. ఆవాస పాఠశాలను ఏర్పాటు చేయాలని ఉన్నతాధికారులకు వివరాలను నివేదించినట్టు తెలిపారు.

ఆలయ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తా

ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్


హోమం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

మండలంలోని తాండూర్ గ్రామంలో గల శ్రీ లింగ రామేశ్వర ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్‌రావు అన్నారు. శుక్రవారం ఆలయంలో నిర్వహించిన రుద్ర హెూమానికి ముఖ్యఅతిథిగా హాజరై హెూమంలో పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని ఆయన అన్నారు. ప్రస్తుతం ఆలయానికి 10 లక్షల సిసి రోడ్డు నిర్మాణం కొరకు మంజూరు చేసినట్టు తెలిపారు. వాష్ రూమ్ నిర్మాణానికి ఐదు లక్షలు మంజూరీ చేసినట్టు తెలిపారు. అదేవిధంగా తాండూర్ గ్రామానికి నూతన గ్రామపంచాయతీ మంజూరు చేసినట్లుగా అన్నారు. కార్యక్రమంలో ఆయన వెంట ఎల్లారెడ్డి ఆర్డీఓ ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాసరెడ్డి, తాండూర్ సొసైటీ చైర్మన్ గంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి దివిటి కిష్టయ్య నాగిరెడ్డిపేట్ మాజీ జెడ్పిటిసి మనోహర్ రెడ్డి లింగంపేట్ మాజీ జెడ్పిటిసి శ్రీలత సంతోష్ గౌడ్, నాగిరెడ్డిపేట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

1న దివ్యాంగ ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

డిఫరెంట్లీ ఏబుల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ తెలంగాణ ఆధ్వర్యంలో డిసెంబర్ 1న గాంధీ భవన్ ప్రాంగణం హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి దివ్యాంగ ఉద్యోగ ఉపాధ్యాయ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు జిల్లా ఇన్‌చార్జి బట్టు కృష్ణారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య వర్మకి సన్మాన కార్యక్రమం నిర్వహించడంతోపాటు, రాష్ట్రవ్యాప్తంగా దివ్యాంగ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను చర్చించి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనున్నట్టు పేర్కొన్నారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, ఇతర మంత్రులను ఆహ్వానించారు. జిల్లాకు చెందిన వివిధ శాఖలలో పనిచేస్తున్న అన్ని రకాల దివ్యాంగ ఉద్యోగ, ఉపాధ్యాయులు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని జిల్లా ఇన్‌చార్జి బట్టు కృష్ణారెడ్డి కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నిజామాబాద్
శనివారం | నవంబర్ 30, 2024 | www.navatelangana.com

రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలకు గూపన్‌పల్లి విద్యార్థిని ఎంపిక

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్



విద్యార్థిని, కోచ్‌ను సన్మానించిన పాఠశాల బృందం

రాష్ట్రస్థాయి సీనియర్ గర్ల్స్ కాంపౌండ్ ఆర్చరీ పోటీలకు గూపన్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న విద్యార్థిని మద్దుల శ్రీక్రిక ఎంపికైనట్టు ఖేలో ఇండియా ఆర్చరీ కోచ్ మురళి గురువారం తెలిపారు. ఈ నెల 28న నిజామాబాద్ ఆర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో కామారెడ్డి, దోమకొండ కోటలో నిర్వహించిన ఎంపికల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చినట్టు పేర్కొన్నారు. హైదరాబాద్‌లో కొల్లూరులో డిసెంబర్ 1న జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. విద్యార్థినిని పాఠశాల సిబ్బంది అభినందించారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-(వేల్పూర్) ఆర్మూర్

మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం శుక్రవారం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గడ్డం నర్సారెడ్డి మాట్లాడుతూ.. రైతులు ఆనందంగా సన్న వడ్లకు బోనస్ ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి, తెలంగాణ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్ ఈరావత్రి, జిల్లా అధ్యక్షులు, తెలంగాణ సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి, సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జ్ సునీల్‌రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నరేందర్, రాజేందర్, రమణ, మల్లేష్, మల్లయ్య, జంగన్న, మజీద్, మోహన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలు తనిఖీ



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంపీడీవో సంతోష్‌కుమార్

నవతెలంగాణ-భీంగల్ రూరల్

మండలంలోని కుప్కాల్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను ఎంపీడీవో సంతోష్ కుమార్ శుక్రవారం తనిఖీ చేశారు. . అనంతరం విద్యార్థులకు చేసిన మెనూ ప్రకారం వసతులు అందుతున్నాయా లేదాని ఆరా తీశారు. ఉపాధ్యాయుల పనితీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వంటకాలను రుచిగా ప్రతిరోజు అందిస్తున్నారా.. లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వంటపై సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల రిజిస్టర్లను పరిశీలించి, ప్రతిరోజు మెనూప్రకారమే భోజనం అమలు చేయాలని తెలిపారు. లేకుంటే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. క్రమశిక్షణలో చదువులో విద్యార్థులు ముందంజలో ఉండేలా చూడాలని అన్నారు.

బిజెవైఎం నాయకుల ముందస్తు అరెస్టులు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణానికి చెందిన పలువురు బీజేవైఎం నాయకులను పోలీసులు శుక్రవారం ముందస్తు అరెస్టులు చేశారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పిలుపు మేరకు తెలంగాణ వ్యాప్తంగా ప్రభుత్వ హాస్టల్స్‌లలో విద్యార్థులకు పెడుతున్నటువంటి పురుగుల అన్నం తిని చాలామంది విద్యార్థులు అస్వస్థతకు గురై ఇద్దరు ముగ్గురు విద్యార్థులు చనిపోవడంతో హైదరాబాదులో డి.డి భవన్ ముట్టడి కార్యక్రమానికి వెళ్తున్న బీజేవైఎం నాయకులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. అరెస్ట్ అయిన వారిలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మందుల బాలు, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు కలిగోట ప్రశాంత్, బీజేవైఎం పట్టణ ఉపధ్యక్షుడు పెద్దోళ్ల భరత్, ప్రమోద్ ఉన్నారు.

మాణిక్ ప్రభు దేవాలయ భూమి కౌలుకు వేలం

నవతెలంగాణ-పోతంగల్

మండల కేంద్రంలోని మాణిక్ ప్రభు దేవాలయ, చెరువుకింద భూమి వేసంగి పంటకు కౌలు నిమిత్తం శుక్రవారం వేలం పాట నిర్వహించారు. సూదం భూమయ్య అత్యధికంగా రూ.37వేల వేలం పాడి కైవసం చేసుకున్నారు. డిపాజిట్ పోను, మిగతా డబ్బును వారంరోజులలో ఆలయ కమిటీకి జమచేయాలని కోరారు.

ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మండలంలోని ఇందల్‌వాయి గ్రామంలో శ్రీ సీతా రామచంద్రస్వామి ఆలయం ప్రహరీ గోడ పునర్నిర్మాణంలో భాగంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.5లక్షల మంజూరు చేయడంతో శంకుస్థాపన కార్యక్రమం గ్రామ అభివృద్ధి కమిటీ అధ్వర్యంలో శుక్రవారం చేపట్టినట్టు తెలిపారు. రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఆదేశాల మేరకు ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులను మంజూరు చేయించారని అన్నారు. పనులు నాణ్యతగా చేపట్టేందుకు గ్రామ అభివృద్ధి కమిటీ, గ్రామ ప్రజలు యువకులు, బీఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి నాయకులు, కార్యకర్తల సహకారంతో ప్రహరీ గోడ నిర్మాణానికి సహాయ సహకారాలు అందజేస్తున్నట్టు వివరించారు. కార్యక్రమంలో సహకార సొసైటీ చైర్మన్ చింతల పల్లి గోవర్ధన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోత్కురి నవీన్‌గౌడ్, మాజీ ఎంపిటిసి మారంపల్లి సుధాకర్, మాజీ సర్పంచ్ పాశం కుమార్, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ జితేందర్, సహకర సొసైటి డైరెక్టర్లు గంగాధర్, యువకులు, అయా పార్టీల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

చెట్లు నరికిన వారిపై చర్యలు తీసుకోవాలి

- గ్రామస్తులు ధర్నా

నవతెలంగాణ-కోటగిరి



ధర్న చేస్తున్న గ్రామస్తులు

మండలంలోని యాద్గార్పూర్ గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లను పంచాయతీ పర్మిషన్ లేకుండా నరికి వేయడంతో గ్రామస్తులు ధర్నా నిర్వహించారు నరికిన వారిపై చర్య తీసుకోవాలని ఏపీవో చందర్‌కు ఫిర్యాదు చేశారు

కాంతి హైస్కూల్‌లో జానపద కళాప్రదర్శన



నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని పెర్కిట్ కాంతి హైస్కూల్‌లో శుక్రవారం జానపద కళ ప్రదర్శన నిర్వహించారు. జానపద కళాకారిణి ఈశ్వరమ్మ మాతృగేయం, బుర్రకథ, చదువు యొక్క ప్రాముఖ్యతను తెలిపే గేయాలు, అల్లూరి సీతారామరాజు బ్రిటిష్ వారితో చేసిన స్వాతంత్ర పోరాటం గురించి ఏకపాత్రాభినయంద్వారా ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కాంతి గంగారెడ్డి మాట్లాడుతూ ఈశ్వరమ్మ కళా ప్రదర్శన ద్వారా విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కూడా ఆకర్షించారని, ఇలాంటి ప్రదర్శనల ద్వారా పిల్లలకు జానపద కళల యొక్క ప్రాముఖ్యత తెలుస్తుందని అన్నారు. జానపద కళలు సమాజ మార్పుకు దోహదపడతాయని, అందరూ జానపద కళలను ఆదరించాలని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

సమగ్రశిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

- నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన

నవతెలంగాణ-బోధన్/ నవీపేట్



నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలుపుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం బోధన్ ఎంఈఓ కార్యాలయం ఎదుట తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగ ఎస్ఎస్ఏ జిల్లా జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చెయ్యాలని, తక్షణమే పే స్కేల్ అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. గత సంవత్సరం సెప్టెంబర్ నెలలో రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మె చేస్తున్న సందర్భంలో హన్మకొండలోని సమ్మె శిబిరానికి అప్పటి టీపీసీసీ అధ్యక్షులు, నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మద్దతు తెలిపారని అన్నారు. కాని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నెల రోజులల్లో సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని ,పే స్కెల్ అమలు, చేస్తామని అన్నారని తెలిపారు. కానీ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తున్న ఇప్పటి వరకు హామీ అమలు చేయలేదన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేకుంటే డిసెంబర్ మొదటి వారంలో సమగ్ర శిక్షా ఉద్యోగులు సమ్మె చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మణ్, జిల్లా సాంస్కృతిక కార్యదర్శి బాబు, జిల్లా సహాయ కార్యదర్శి నగేష్, బోధన్ డివిజన్ అధ్యక్షులు యూసుఫ్‌అలీ, శివానంద్, సిఆర్పిలు రేఖ,విజయ,స్వర్ణలత, కంప్యూటర్ ఆపరేటర్ మానస, ఐఈఆర్పిలు లత, పద్మ, పిటిఐలు సావిత్రి, సరోజ, తదితరులు పాల్గొన్నారు .

నవీపేట్ : తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటి పిలుపు మేరకు మండల శాఖ ఆధ్వర్యంలో సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చెయ్యాలని, తక్షణమే పే స్కెల్ అమలు చెయ్యాలని నల్లబ్యాడ్జిలు ధరించి శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు రాకేష్ మాట్లాడుతూ సీఎం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, లేకుంటే డిసెంబర్ 9 నుండి సమ్మెకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, అరవింద్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

నేటి రైతు సదస్సును విజయవంతం చేయాలి

- ఎన్‌డిసిసి బ్యాంకు వైస్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి

నవతెలంగాణ-విలేకరుల బృందం



మోపాల్: మాట్లాడుతున్న బ్యాంకు వైస్ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి

మోపాల్ : ఈనెల 30న మహబూబ్‌నగర్‌లో నిర్వహించే రైతు సదస్సును జిల్లాలోని రైతులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని నిజామాబాద్ ఎన్‌డిసిసి బ్యాంక్ వైస్ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి శుక్రవారం కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుంచి రైతుల కళ్ళల్లో ఆనందం వెలువడుతుందని అసలైన ప్రభుత్వం రైతు కర్షక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీల అమలులో, రుణమాఫీ, ఆడవారికి ఉచిత బస్సు, అలాగే ఉచిత కరెంటు ఇవన్నీ కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం తోటే సాధ్యమయ్యాయని, ముఖ్యంగా రైతుల బోనస్ ఇచ్చి కౌలు రైతుల కళ్ళల్లో ఆనందం నింపిన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతి రైతు ప్రభుత్వానికి అండగా నిలవాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టాలని ఆయన కోరారు.

ఆర్మూర్ : సీఎం సభ పట్టణంలోని రైతు వేదిక ద్వారా నేడు ప్రత్యక్ష ప్రసారం అవుతుందని రైతు సోదరులు అందరూ తరలిరావాలని వ్యవసాయ విస్తీర్ణ అధికారిని గంగా జలజ శుక్రవారం తెలిపారు. రైతు పండుగ కార్యక్రమం వేడుకల్లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహబూబ్ నగర్ జిల్లా నుండి రైతులను ఉద్దేశించి నేడు మధ్యాహ్నం రెండు గంటలకు మాట్లాడుతారు అని,ఈ కార్యక్రమంలో మండలంలోని రైతులందరూ పట్టణంలోని రైతు వేదిక లోని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించవచ్చు అని అన్నారు.. రైతులందరూ ఈ సమావేశంలో పాల్గొనాలని కోరినారు.

డిచ్‌పల్లి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా రాష్ట్ర వ్యాప్తంగా శనివారం చేపట్టనున్న రైతు పండగను విజయవంతం చేయాలని మండల వ్యవసాయ శాఖ అధికారిని సూద మాధురి, శ్రీ కాంత్‌లు శుక్రవారం ఒక వేర్వేరు ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సీఎం తెలంగాణ రాష్ట్ర రైతాంగాన్ని ఉద్దేశించి మాట్లాడనున్నరని వివరించారు. ముఖ్యమంత్రి సందేశాన్ని అందరికీ చెరువవ్వాలనే ఉద్దేశంతో రాష్ట్రంలో ఉన్న 566 రైతు వేదికల నుంచి ప్రత్యక్ష ప్రసారం చేయనున్నట్టు తెలిపారు. మండలంలోని మెంట్రాజ్‌పల్లి, ఇందల్‌వాయి గ్రామంలోని రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా "రైతు పండుగ" కార్యక్రమం ముఖ్యమంత్రి సందేశాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం ఉంటుందని వివరించారు. అయా మండలాల పరిధిలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతు సోదరులు పాల్గొని విజయవంతం చేయాలని విన్నవించారు.

ఎడపల్లి : మహబూబాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహించే.. మండల కేంద్రంలో రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ నేడు నిర్వహించనున్నారు. రాష్ట్ర వీడియో కాన్ఫరెన్స్ బహిరంగ సభలో బోనస్, రుణమాఫీ గురించి రైతుల నుద్దేశించి మాట్లాడనున్నారు. రైతు వేదికలో నిర్వహించే వీడియో కాన్ఫరెన్స్‌లో రైతులందరూ పాల్గొనాలని మండల వ్యవసాయ శాఖ అధికారి సిద్ది రామేశ్వరరావు కోరారు.

గల్ఫ్ మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని కొనసముందర్ గ్రామానికి చెందిన ఇబ్రహీంపట్నం భూమేష్ ఇటీవల కువైట్‌లో మృతి చెందాడు. భూమేష్‌ది నిరుపేద కుటుంబం కావడంతో బాధిత కుటుంబానికి అండగా నిలిచేందుకు కువైట్‌లోని పినిస్కో కంపెనీకి చెందిన దాతలు ముందుకు వచ్చి రూ.91వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. భూమేష్ మృతి పట్ల కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. ఆర్థిక సహాయం అందించి దాతలకు మృతుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గట్టు హన్మాండ్లు, సామా భూమారెడ్డి, చెంగల అశోక్, బద్దం బాలు రెడ్డి, బాపు రెడ్డి, కొండ నాగరాజు, మేకల రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

కంటి చూపు ఆపరేషన్‌కు ఆర్థిక సహాయం



మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-పోతంగల్

మండలంలోని జల్లాపల్లి ఫారంకు చెందిన సామాజిక సేవా కార్యకర్త ఎంఎ హకీమ్ కంటిచూపు ఆపరేషనుకు అదే గ్రామానికి చెందిన మహమూద్ అలీకి ఆర్థికసాయంతో ఆపరేషను చేయించారు. ఆపరేషన్ అనంతరం ఆయనను శుక్రవారం పరామర్శించారు. రెండో కంటికి కూడా సర్జరీ చేయిస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాములు, షేరు, వాజిద్, అబ్దుల్ రహీం, దేవి సింగ్ గ్రామస్థులు పాల్గొన్నారు.

నాణ్యమైన ఆహారం అందించాలి

- వంట గదులను పరిశుభ్రంగా ఉంచాలి

నవతెలంగాణ-వర్ని

మండలంలోని వడ్డేపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఎంపీడీఓ, రాజేశ్వర్, తహసీల్దార్ సాయిలు అకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు సులువైన విద్య అందించేలా చూడాలని అన్నారు. పదో తరగతి విద్యార్థులను విద్య బోధన విషయాలను తెలుసుకొన్నారు. విద్యార్థులు మంచి రిజల్ట్ పొందేలా ఉపాధ్యాయులు చొరవ చూపాలని తెలిపారు. మధ్యాహ్నం బోజనం మెనూ ప్రకారం అందించాలని అన్నారు. అనంతరం విద్యార్థులతో కలసి భోజనం చేశారు. వారంలో మూడు సార్లు గుడ్లు పెడుతున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకొన్నారు. వంట గదిని పరిశుభ్రం గా ఉంచాలని, అస్తవ్యస్తంగా ఉండటం సరికాదన్నారు. ముందుగా వంట గది, పాఠశాల ఆవరణంలో పరిశుభ్రత ఉండేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. వారితో పాటు ఎంపీవో మారుతీ, ఏంఈఓ తదితరులు ఉన్నారు.

ట్రాఫిక్ అవగాహన ర్యాలీ

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణ కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం సేఫ్ ఇండియాలో భాగంగా రోడ్డు సేఫ్టీ అవగాహన ర్యాలీనీ పాఠశాల నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు శుక్రవారం నిర్వహించారు. ఈ ర్యాలీలో విద్యార్థులు రోడ్డు సేఫ్టీ, ట్రాఫిక్ నిబంధనలు గురించి నినాదాలతో హెూరెత్తించారు. హెల్మెట్ లేని, సీట్ బెల్ట్ ధరించని ప్రయాణికులకు గులాబి పుష్పం ఇచ్చి హెల్మెట్ ఎందుకు ధరించాలో వివరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ముత్తు నందిపాటి మాట్లాడుతూ.. సమాజం పట్ల విద్యార్థులలో బాధ్యతగా ఉంటేనే భవిష్యత్తులో మంచి సత్ప్రవర్తన కలిగి ఉంటారన్నారు. రోడ్డు సేఫ్టీ అనుసరించి అందరూ సురక్షితమైన ప్రయాణాన్ని చేయాలని కోరారు. కార్యక్రమంలో , డీన్ రాకేష్, సి ఇన్‌చార్జి రాజేశ్వర్, ఉపాధ్యయులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

వేల్పూర్ మండలంలోని అక్లూర్ గ్రామంలో పలు బాధిత కుటుంబాలను బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ శుక్రవారం పరామర్శించారు. గ్రామానికి చెందిన గంగాధర్ కు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా సునీల్‌కుమార్ బాధితుని ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఇదే గ్రామానికి చెందిన సాంబయ్యకు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలయ్యాయి. ఆయనను కూడా పరామర్శించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అధికార దుర్వినియోగం చేసిన నాయకుడివి జీవన్‌రెడ్డి

- ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యేపై మండిపడ్డ కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-బాల్కొండ



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

అధికార దుర్వినియోగం చేసిన నాయకుడివి నువ్వేనని మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిపై కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. నిజామాబాద్‌లో గురువారం ప్రెస్‌మీట్ పెట్టి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పై, మాజీ మంత్రి బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డిపై మాజీ ప్రభుత్వ విప్ టీజీఎండిసి చైర్మన్ అనిల్‌పై చేసిన విమర్శలను ఖండించారు. మండలంలోని కిసాన్ నగర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మీడియా సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహేష్ గౌడ్.. నీలాగా కబ్జాలతో మర్డర్లతో రౌడీయిజం చేసి ఎమ్మెల్సీ పీసీసీ కాలేదని అన్నారు. మాజీ మంత్రివర్యులు బోధన్ శాసనసభ్యులు అధికారం ఉన్న.. లేకున్నా ప్రజలకు అందు బాటులో ఉంటూ సుదీర్ఘ రాజకీయ జీవితంలో మచ్చలేని నాయకుడిగా నిలిచారన్నారు. మాజీ ప్రభుత్వ విప్ అనిల్ ఈరవత్రి ఒక దశబ్ద కాలం ప్రతిపక్షంలో ఉంటూ ప్రజల పక్షంలో నుండి వచ్చిన నాయకుడని అన్నారు. అధికార దుర్వినియోగం చేసి ఆర్మూర్లో ఎవరు లేఅవుట్లు వేసిన అందులో రెండువేల గజాలను నుండి నాలుగువేల గజాల వరకు వాటాగా ఇవ్వాలని భూమి యజమానులను భయపెట్టి గుంజుకున్న నువ్వు మా నాయకులపై మాట్లాడే నైతిక హక్కు ఎక్కడిదని ప్రశ్నించారు. జీవన్ రెడ్డి చేసే దొంగ పాస్‌పోర్ట్ దందా..కల్తీ దందా పనులన్నీ తెలుసని అన్నారు. తలారి సత్యం హత్య ఎలా జరిగిందో.. కల్లెడ సర్పంచ్ భర్తను ఏ విధంగా ఇబ్బంది పెట్టావో చరిత్ర మర్చిపోలేదని తెలిపారు. జీవన్ రెడ్డి ఖబర్దార్.. మర్యాదగా క్షమాపణ చెప్పు.. నువ్వు అవమానించింది బీసీ నాయకుడినే కాదు.. యావత్ బీసీ సమాజాన్ని అవమానించినట్టు అని అన్నారు. సమావేశంలో కార్యక్రమంలో వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తింటి ముత్యం రెడ్డి , బాల్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గున్నాల వెంకటేష్ గౌడ్, కిసాన్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షులు గంగాధర్, జాపు మహేష్, వేల్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జెడి రవి ఇమ్రాన్, బాల్కొండ గ్రామశాఖ అధ్యక్షులు సంజీవ్ గౌడ్ , జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు రాజ్ కుమార్, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు తౌటు అరవింద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగేష్, మల్లేష్, రియాజ్, సన్నీ

మధ్యాహ్న భోజన నాణ్యతాలోపానికి ప్రభుత్వాలే కారణం

- ఏఐటీయూసీ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

మధ్యాహ్న భోజన పథకం నాణ్యత లోపానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే కారణం అని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓ మయ్య అన్నారు. ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో మధ్యాహ్న భోజన సమస్యపై శుక్రవారం ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఓమయ్య, మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి టి. చక్రపాణీ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత లోపించటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కారణమని అన్నారు. ఒక విద్యార్థికి నాణ్యమైన భోజనాన్ని అందించడానికి 25 రూపాయలు ఖర్చవుతుంటే, ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలకు ఐదు రూపాయల 45 పైసలు, ఉన్నత పాఠశాల విద్యార్థులకు 8 రూపాయల 17 పైసలకు గాను, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు 74 పైసలు, ఉన్నత పాఠశాల విద్యార్థులకు రూపాయి 12 పైసలు పెంచుతూ ఉత్తర్వులు ఇయ్యడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కరోనా నుండి నేటి వరకు విద్యార్థుల మెనూ చార్జీలు పెంచకుండా, కార్మికుల వేతనాలు పెంచకుండా నిర్లక్ష్యం చేస్తూ కేటాయించిన బడ్జెట్‌లో నిధులు విడుదల చేయకుండా కార్మికులు పెట్టిన ఖర్చులను చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తూ కార్మికులను సరైన భోజనం పెట్టట్లేదని బాధ్యులను చేస్తూ పని నుండి తొలగించడం సరైన పద్ధతి కాదన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే విద్యార్థుల మెనూ చార్జీలను 25 రూపాయలకు పెంచాలని లేదా నిత్యవసర సరుకులను సిలిండర్‌తోసహా ప్రభుత్వమే సరఫరా చేసి కార్మికులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా పదివేల రూపాయలను చెల్లిస్తూ అమలు చేయాలని అన్నారు. మెనూ ఛార్జీలు చెల్లించని ప్రభుత్వాలకు తమ ఇంటి నుండి డబ్బులు పెట్టి పేద విద్యార్థుల కడుపు నింపి సేవ చేసే కార్మికులపై చర్యలు తీసుకునే అర్హత లేదని, ఒకవేళ చర్యలకు అధికారులు సిద్ధపడితే ఏఐటీయూసీగా ఎంతటి పోరాటానికైనా సిద్ధమని అన్నారు.

మండల స్థాయి గణిత ప్రతిభా పరీక్ష పోటీలు

నవతెలంగాణ-మోపాల్



మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టిఎంఎఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో శుప్రకారం మండల స్థాయి గణిత ప్రతిభ పరీక్షపోటీలను నిర్వహించినట్టు తెలిపారు. భారతదేశ సుప్రసిద్ధ గణిత శాస్త్రవేత్త అయినటువంటి శ్రీనివాస రామానుజన్ జయంతి డిసెంబర్ 22 సందర్భాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి, గణిత ప్రతిభాపరీక్ష పోటీలు నిర్వహిస్తామని టీఎంఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు నరేష్ కుమార్, శ్రీధర్‌లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కంజర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.గోపాలచారి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గణిత శాస్త్రంలో ఎవరైతే అత్యుత్తమ ప్రతిభ చాటుతారో వారే జీవితంలో అత్యున్నత స్థాయిలో రాణిస్తారని అందుకే గణితాన్ని ఇష్టంగా నేర్చుకోవాలని సూచించారు. జిల్లా గణితఫోరం ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆర్ గోపాలకృష్ణ మాట్లాడుతూ.. మండలానికి చెందిన 13 ప్రభుత్వ పాఠశాల నుంచి 34 మంది విద్యార్థులు పాల్గొన్నారని, ఇంగ్లీష్ మీడియం నుంచి మొదటి ముగ్గురిని, తెలుగు మీడియం నుంచి మొదటి ముగ్గురిని, కేజీబీవీ, రెసిడెన్షియల్, మోడల్ స్కూల్ విభాగం నుంచి మొదటి ముగ్గురిని డిసెంబర్ 12న నిర్వహించే జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండలంలోని గణిత ఉపాధ్యాయులు ఇంద్రసేనా రెడ్డి, భాగ్యలక్ష్మి, స్వప్న, చంద్రకళ, విద్యాసాగర్, రచన, తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎంపీడీవో

నవతెలంగాణ-రెంజల్

గ్రామపంచాయతీ ఎన్నికల షెడ్యూల్ వెలువడడంతో మండలంలోని కూనేపల్లి బాగేపల్లి, కిసాన్ తండా, సాటాపూర్ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఎంపీడీవో వెంకటేష్ జాదవ్, సూపరింటెండెంట్ శ్రీనివాసులు శుక్రవారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని గ్రామ కార్యదర్శులకు ఆదేశించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శులు మహబూబ్ అలీ, శ్రీకాంత్, శివ కృష్ణ, సాయిబాబా, కూనేపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనురాధ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
శనివారం | నవంబర్ 30, 2024 | www.navatelangana.com

సాలూర హైస్కూల్‌లో డబుల్ బార్ ప్రారంభం

నవతెలంగాణ-బోధన్
సాలూర మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్లో శుక్రవారం ఎంఈఓ రాజీమంజూషా డబుల్ బార్, పుల్లప్ బార్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు అందించిన 25వేల రూపాయల ఆర్థిక సహాయంతో విద్యార్థుల సౌకర్యార్థం డబుల్ బార్, పుల్లప్ బార్‌ను ఏర్పాటుచేసినట్టు తెలిపారు. దీన్ని విద్యార్థులు ధృడంగా, ఆరోగ్యంగా తయారు కావడానికి వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ అల్లే జనార్దన్, మాజీ ఉపసర్పంచ్ సర్దే సాయిలు, పీఆర్టీయూ మండల అధ్యక్షులు గంధపు సాయిలు, పురానే విజయ్ కుమార్, పాలెంకర్ అరుణ్ కుమార్, దండు రాజ్ కుమార్, సంతోష్ యాదవ్, విఠల్ కాంబ్లే, గాండ్ల అబ్బయ్య, జోత్స్నా, లక్ష్మి సుధారాణి, శోభారాణి, స్వామి, సీఆర్పీ స్వర్ణలత పాల్గొన్నారు.

టీపీసీసీ అధ్యక్షున్ని కలిసిన మండల నాయకులు

నవతెలంగాణ-మాక్లూర్
హైదరాబాద్ లోని గాంధీభవన్‌లో జరిగిన సమావేశంలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ను మండల నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వ పథకాలను ప్రజలకు తీసుక వెళ్ళాలని రాజ్ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ తెలిపారని అన్నారు. ఆయనను కలిసిన వారిలో రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ జిల్లా అధ్యక్షులు గంగాధర్ గౌడ్, సొసైటి చైర్మన్ బూరోల్ల అశోక్, నక్కల నవీన్, రఫిక్ తదితరులు పాల్గొన్నారు.



దొడ్డిదారిలో బ్యాక్‌లాగ్ ఉద్యోగాల భర్తీకి యత్నం

- తెలంగాణ నిరుద్యోగ రక్షణ జెఎసి వ్యవస్థాపక అధ్యక్షులు మహిపాల్ యాదవ్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ
తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ బ్యాక్ లాగ్ ఉద్యోగులను భర్తీ చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, రెండు నెలల కింద ప్రభుత్వం దృష్టికి ఈ సమాచారాన్ని తీసుకెళ్లామని, దీంతో నామమాత్రంగా ఆపివేసి అందరు మర్చిపోయారని అనుకొని మళ్లీ నిరుద్యోగులకి అన్యాయం చేయడానికి బ్యాక్ లాగ్ ఉద్యోగాలను అక్రమంగా అడ్డాదారిలో భర్తీకి సన్నాహాలు జరుగుతున్నట్లు సమాచారం ఉందని, భర్తీని ఆపకపోతే నిరుద్యోగుల తరపున పోరాటం చేయడానికి ఎంత దూరమైనా వెళ్తానని రాష్ట్ర నిరుద్యోగ రక్షణ జెఏసి వ్యవస్థాపక అధ్యక్షులు మహిపాల్ యాదవ్ అన్నారు శుక్రవారం నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నిజామాబాద్ గడ్డలో కూడా బ్యాక్ లాక్ అభ్యర్థులు ఉన్నట్టు మా దృష్టికి వచ్చిందని, ఇప్పటికైనా విరమించుకోకపోతే మీ వివరాలు కూడా సేకరించి అక్రమంగా బ్యాక్ లాగ్ పోస్టులో ఎక్కుతున్న అభ్యర్థులపై కూడా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గుట్టు చప్పుడు కాకుండా జిల్లాలో మున్సిపల్, ఇరిగేషన్, రెవిన్యూ తదితర శాఖల్లో బ్యాక్ లాగ్ ఉద్యోగాల భర్తీలు జరుగుతున్నాయని అన్నారు. గతంలో కూడా నిర్మల్ మున్సిపల్‌లో ఏకంగా 44 పోస్టులు భర్తీ చేశారు. దీనికి ఎంక్వయిరీ కమిటీ అధికారిగా ఆర్డీఓను నియమించారని, అయినా కూడా 44 ఉద్యోగాల్లో జరిగిన అవకతవకల గురించి ఇంకా పూర్తిస్థాయిలో నివేదిక ఇవ్వలేదని, ఆ ఉద్యోగాలను అంగట్లో వేలం వేసి అమ్ముకున్నారని తెలిపారు. వీటిలో కొన్నింటిని అమ్ముకోగా కొన్నింటిని అప్పనంగా బంధుప్రీతితో కట్టబెట్టారన్నారు. ఒక్కో పోస్టుకి 16 లక్షల వారికి వసూలు చేసినట్టు తమదగ్గర సమాచారం ఉన్నదని చెప్పారు. కరీంనగర్ మాజీ ఎంపీ బోయిన్‌పల్లి వినోద్ రావు అన్న బిడ్డ బోయిన్‌పల్లి సరితరావు తెలంగాణ జెన్కోలో ఏఈ ఎగ్జామ్ రాయకుండానే ఆమెకి ఏఈ పోస్ట్ ఇచ్చిన జెన్కో ప్రభాకర్ రావు ఆ పోస్టులో ఆమె పనిచేయకుండా ఇంట్లో ఉంటూ నెలకి లక్షా50వేల జీతం తీసుకుంటుందని, కేసీఆర్ ఓడిపోగానే వెంటనే వచ్చి ఉద్యోగంలో జాయిన్ అయిందని, ఇన్ని రోజులు ఎక్కడ కనిపించలేదు కదా అని పక్కనే ఉన్న ఉద్యోగులు అసలు ఈమె ఎప్పుడు ఎగ్జామ్ రాసింది ఎప్పుడు రిక్రూట్ జరిగింది ఇన్ని రోజులు ఎక్కడా కనిపియలేదు. కదా అని ఆరా తీస్తే తెలిసిన కఠోరమైన నిజం వెలుగులోకి వచ్చిందన్నారు. ఉద్యోగాలు లేక నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకుంటే దొరలకి మాత్రం ఎగ్జామ్ రాయకుండా, చదువుకోకుండా, అసలు ఆమె ఇంజనీరింగ్ కూడా చేయకుండా, ఏఈ అయి నెలకి లక్షన్నర రూపాయలు ఎలా ఇస్తున్నారని మండిపడ్డారు. కాదు ఐదుగురిని భర్తీ చేసి ఒక్కో పోస్టుకు 30 లక్షల వసూలు చేశారని తెలిపారు. ఆ ఐదుగురిని జెన్కోలో 2018లో ఎలాంటి నోటిఫికేషన్ లేకుండా ట్రైని స్టూడెంట్స్‌గా తీసుకొని వీరిని మొదట కాంట్రాక్ట్ ఒప్పందంపై తీసుకొని నెలకి 20 వేల వేతనం చెల్లించారని,



మాట్లాడుతున్న మహిపాల్ యాదవ్

ఆ తర్వాత వారిని పర్మినెంట్ పేరుతో 30 లక్షల వరకు డిమాండ్ చేసి 2019 డిసెంబర్లో ~~పదవ తేదీన జరిగిన జెన్కో 41వ~~ పాలకమండలి సమావేశంలో వీరిని జన్కోలో విలీనం చేసుకునే ప్రతిపాదన లేవనెత్తి దానికి ఆమోదం లభించేలా చేశారన్నారు. దీంతో 2020 మార్చ్‌లో జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్స్ (జెఎఒ) గా వీరిని నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయని, 2022 మార్చ్ కల్లా వీరి రెండేళ్ల ప్రొబెషనరి పిరియడ్ పూర్తి కావడంతో ఆ కొలువులు పర్మినెంట్ అయ్యాయన్నారు.. ఇప్పటికైనా ప్రభుత్వం దొడ్డిదారిన జరిగే బ్యాక్లాగ్ నియామకాలను అడ్డుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా ఎంఆర్పిఎస్ అధ్యక్షులు ప్రమోద్, మహేష్, పాల్గొన్నారు.

చలి ప్రభావం నుండి వారి నారుమడిని రక్షించుకోవాలి

మండల వ్యవసాయ అధికారి దేవిక

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి
మండల కేంద్రంలో వరి నారుమడిని మండల వ్యవసాయ అధికారి దేవిక శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చలి ప్రభావం నుండి మరి నారుమడిని రక్షించుకోవాలన్నారు. సాయంత్రం వేళ నారుమడిలో నీరు తీసివేసి పగటిపూట వెచ్చటి నీరును పెడుతూ ఉండాలన్నారు. రోజు సాయంత్రం ఒక అడుగు ఎత్తులో వెదురు బద్దలు అమర్చి దాని మీద సన్నటి ప్లాస్టిక్ షీటు లేదా కల్లాల పట్టాలు నారుమడి మీద కప్పి ఉంచి మరుసటి రోజు ఉదయం తీసివేయాలన్నారు. జింకు లోపం వలన ఆకులపై తుప్పు మచ్చలు ఏర్పడతాయన్నారు. కావున జింక్ సల్ఫేట్ రెండు గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. నారు ఆరోగ్యంగా పెరగడానికి యూరియా వేస్తున్నప్పుడు ఒక కిలో యూరియాకి రెండు గ్రాముల కార్బన్డిజం ప్లస్ మిశ్రమ మందులు కలిపి పిచికారి చేయాలని సూచించారు


నారుమడిని పరిశీలిస్తున్న ఏవో

మాలల సింహగర్జను విజయవంతం చేయండి

నవతెలంగాణ-కంఠేశ్వర్
హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో డిసెంబర్ 15న నిర్వహించనున్న మాలల సింహగర్జను విజయవంతం చేయాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కన్వీనర్ గైని గంగారాం కోరారు. ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల నుంచి 200 బస్సులు, 300 కార్లలో డిసెంబర్ 1న హైదరాబాద్‌కు తరలివెళ్తామని అన్నారు. సమావేశంలో కో కన్వీనర్ నీరడి లక్ష్మణ్, కామారెడ్డి జిల్లా చైర్మన్ బంగారు సాయిలు, భీమ్‌రావు గైక్వాడ్, జిల్లా మాల మహానాడు అధ్యక్షులు సక్కి విజయ్, రాజేందర్ మాల మహానాడు ప్రతినిధులు పాల్గొన్నారు.

పది విద్యార్థులకు మ్యాస్ టాలెంట్ టెస్ట్

ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి
తెలంగాణ గణితఫోరం నిజామాబాద్ జిల్లా శాఖా అధ్వర్యంలో అన్ని మండల కేంద్రాల్లో ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలు, మోడల్ స్కూల్ కేజీబీవీల్లో చదువుతున్న 10 వ తరగతి విద్యార్థులకు మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ ను నిర్వహించారు. పిఆర్‌టియు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు గంట అశోక్ తెలిపారు. జక్రాంపల్లి ఉన్నత పాఠశాలలో మండలంలోని. వివిధ పాఠశాలలనుండి 28 మందివిద్యార్థులు ఒక్కొక్క పాఠశాల నుండి ముగ్గురు చొప్పున పాల్గొన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాక్రాన్‌పల్లి నుండి కె.గణేష్ ప్రథమ బహుమతి, చింతలూర్ పాఠశాల ఎం.మహేష్ ద్వితీయ, జి.మధుప్రియ, పడ్కల్ పాఠశాల పి. అర్పిత, కలిగోట్ పాఠశాల పూజిత, తృతీయ బహుమతి, మోడల్‌స్కూల్ కేజీబీవీలనుండి వి.ప్రసిద్ధ , ఎ.హరిణి మోడల్ స్కూల్. కేజీబీవీ నుండి ఏ.నందిని జిల్లా స్థాయికి ఎన్నికయ్యారు. ఎన్నిక అయిన విద్యార్థులకు గణిత ఉపాధ్యాయులను జక్రాన్‌పల్లి ప్రధానోపాధ్యాయులు ఎస్.లింగన్న నందిపేట్ రిటైర్డ్ ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి, టీఎంఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి, పీఆర్టీయూ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు గంట అశోక్, మండల అధ్యక్షులు మామిడి గోపి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి, వినోద్ పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.

రాష్ట్రస్థాయి బీచ్ వాలీబాల్ పోటీలకు కలిగోట్ విద్యార్థిని

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి
మండలంలోని కలిగోట్ ఉన్నత పాఠశాలకు చెందిన పూజిత బీచ్ వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు పురుషోత్తమాచారి తెలిపారు. ఈనెల 30 నుండి 2 వరకు మంచిర్యాలలో జరిగే బీచ్ వాలీబాల్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారిణిని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సువర్ణ, గ్రామ కమిటీ సభ్యులు, వ్యాయమ ఉపాధ్యాయుడు యాదగిరి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

వ్యవసాయ కార్మికులకు జీవనభృతి ప్రకటించాలి

- తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా, వినతి

నవతెలంగాణ-రెంజల్
తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల లోపు వ్యవసాయ కార్మికులకు ఏడాదికి 12 వేల రూపాయల చొప్పున జీవనభృతి కల్పిస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయమని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం రెంజల్ మండల తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. యంత్రాలు రావడంతో కూలీలకు పని దొరకక వలసలు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు. దీంతో వలసలు వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రతి నిరుపేద కార్మికులకు జీవనభృతికల్పించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అఖిలభారతి ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లానాయకులు పార్వతి రాజేశ్వర్, పుట్టి నడిపి నాగన్న, మండల అధ్యక్షులు వడ్డెన్న, ప్రధాన కార్యదర్శి నజీర్, వందలాది మంది కార్మికులు పాల్గొన్నారు.

నెక్సాస్ పెయింట్స్ దుకాణం ప్రారంభం


పెయింట్స్ దుకాణం ప్రారంభిస్తున్న కంపెనీ ఎండీ

నవతెలంగాణ-బోధన్
నెక్సాన్ పెయింట్స్‌తోనే నివాస భవనాలకు అందమైన ఆకృతి కనబడుతుందని నెక్సాన్ పెయింట్స్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ రట్టారాం చౌదరి అన్నారు. బోధన్ పట్టణంలో ఏర్పాటుచేసిన నెక్సాన్ పెయింట్స్ వ్యాపార దుకాణాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెక్సాన్ పెయింట్స్ కంపెనీ ప్రారంభించిన 17 సంవత్సరాల కాలంలో దక్షిణ భారతదేశంలో వ్యాపార కేంద్రాలు ఏర్పాటుచేశామని తెలిపారు. ప్రస్తుతం తెలంగాణలోనే తొలి షాప్ బోధన్ పట్టణంలో ప్రారంభించినట్టు తెలిపారు. త్వరలో అన్ని జిల్లా కేంద్రాల్లో ప్రారంబిస్తామని తెలిపారు. వాటర్ బేస్, ఎనామిల్ బేస్ రంగులతో పాటు వినియోగదారులకు కావలసిన అన్ని రకాల ఉత్పత్తులు లభిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ ప్రవీణ్ చౌదరి,మార్కెటింగ్ మేనేజర్ భాస్కర్,డివిజన్ సేల్స్ ఇంచార్జి శివశంకర్,బోధన్ డీలర్ సులేమాన్ పీరాని, నిఖిల్, మేడపాటి ప్రకాశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతు పండగ విజయవంతం చేయాలి

నవతెలంగాణ-మెండోర/ముప్కాల్
రైతు పండగ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వ్యవసాయ శాఖ అధికారి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. రైతులకు రుణమాఫీ, సన్న వడ్లకు బోనస్, రైతు భీమా తదితర రైతు సంక్షేమ కార్యక్రమాలు పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 30న మహబూబ్ నగర్ జిల్లా అమిస్తాపూర్‌లో ముఖ్యమంత్రి, మంత్రులు అతిథులుగా రైతు పండగ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. వెల్గటూర్ గ్రామ రైతువేదిక లో వీడియో కాన్ఫరెన్స్ ద్వార రైతులకు ప్రత్యక్ష ప్రసారం ముఖాముఖి ఉంటుందని తెలిపారు. అధికారులు వెల్గటూర్ రైతువేదికలో నిర్వహించే రైతు పండుగలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ముప్కాల్ : రైతులకి రుణమాఫీ,సన్న వడ్లకు బోనస్‌రైతు భీమా తదితర రైతు సంక్షేమ కార్యక్రమాలు పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శనివారం మధ్యాహ్నం ముప్కాల రైతువేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో ముఖాముఖి ఉంటుందని మండల వ్యవసాయాధికారి సాయి కృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు అతిథులుగా 'రైతు పండగ' కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. రైతులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

పాఠశాలలను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

నవతెలంగాణ-నవీపేట్
మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలతో పాటు మోకన్ పల్లి కస్తూర్బా పాఠశాలను అడిషనల్ కలెక్టర్ అంకిత్ అకస్మాత్తుగా శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడి నోట్ బుక్కులను పరిశీలించి విద్యార్థులతో ఏవైనా సమస్యలుంటే తెలుపాలని కోరారు. అనంతరం వంటలను పరిశీలించి మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని ఆదేశించారు. ఆయన వెంట ఎమ్మార్వో వెంకటరమణ, ఎంపీడీవో నాగ్ నాథ్ ఎంఈఓ అశోక్, ప్రత్యేక అధికారిని కవిత తదితరులు ఉన్నారు.

చదువుతోపాటు క్రీడల్లో ముందుండాలి

ఏసిపి వెంకటేశ్వర్ రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్
క్రీడాకారులు సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ చదువుతోపాటు క్రీడల్లో ముందుండాలని ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. 46వ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ మహిళా హ్యాండ్‌బాల్ క్రీడా పోటీలు పట్టణంలోని జావిద్ భాయ్ మినీ స్టేడియంలో శుక్రవారం ప్రారంభించారు. తెలంగాణలోని పది జిల్లాల తో మార్చి ఫస్ట్ నిర్వహించినట్టు హ్యాండ్ బాల్ సంఘం జిల్లా అధ్యక్షులు గంగమోహన్ చక్రు, ప్రధాన కార్యదర్శి పింజ సురేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఏసీపి మాట్లాడుతూ వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన క్రీడాకారులందరినీ అభినందిస్తూ జిల్లా బాక్సింగ్ క్రీడాకారిని నిఖత్ జరీన్‌ను ఆదర్శంగా తీసుకొని ఒలంపిక్‌లో పతకం సాధించాలని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మున్న, స్థానిక కౌన్సిలర్ ఫయాజ్ , తెలంగాణ రాష్ట్ర హెడ్ బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి పవన్ , జిల్లా పేట సంఘం అధ్యక్షులు తుమ్మల విద్యాసాగర్ రెడ్డి, టోర్నమెంట్ అబ్జర్వర్ దీపక్ జిల్లా హ్యాండ్ బాల్ సంఘం కోశాధికారి గట్టడి రాజేష్, జిల్లా హాకీ సంఘం ప్రధాన కార్యదర్శి సదమస్తుల రమణ, జిల్లా బాల్ బ్యాట్మెంటరీ సంఘం ప్రధాన కార్యదర్శి శ్యామ్, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి

క్రయో ఎలక్ట్రానిక్ మైక్రోస్కోపిని విస్తృతంగా వాడొచ్చు

- అమెరికా నార్త్ కరోలిన్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎన్విరాన్మెంటల్ హెల్త్ సైన్సెస్ డిప్యూటీ డైరెక్టర్ డా.వెంకట ప్రసాద్ దాండ్లి
- ప్రోటీన్ల నిర్మాణంలో క్రయో ఎలక్ట్రానిక్స్ మైక్రోస్కోపీ పాత్రపై వర్క్‌షాప్

నవతెలంగాణ-డిచ్‌పల్లి
తెలంగాణ యూనివర్సిటీ బయోటెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో ప్రోటీన్ల నిర్మాణ విశ్లేషణలో క్రయో ఎలక్ట్రాన్, మైక్రో స్కోపి పాత్ర అనే అంశంపై విభాగాధిపతి డాక్టర్ ప్రసన్న శీల అధ్యక్షతన శుక్రవారం వర్కుషాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్‌కు కీలక ఉపన్యాసకర్తగా అమెరికా నార్త్ కరోలిన్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎన్విరా న్మెంటల్ హెల్త్ సైన్సెస్ డిప్యూటీ డైరెక్టర్ డా.వెంకట ప్రసాద్ దాండ్లి హాజరై ప్రోటీన్ల నిర్మాణ విశ్లేషణలో క్రయో ఎలక్ట్రానిక్ మైక్రోస్కోపీ ఉపయోగాలను తెలిపారు. ప్రోటీన్ల ఛాయాచిత్రాలను తెలుసుకోవడం ద్వారా వ్యాధి నిరోధక శక్తిని పెంచే అనేక రకాలైన డ్రగ్స్‌ను సులభంగా తయారు చేయవచ్చునని విశదీకరించారు. పరిశోధక విద్యార్థులకు తక్కువ ఖర్చుతో క్రయో ఎలక్ట్రాన్‌ను ఉపయోగించి ఉపాధి అవకాశాలు ఎలా సృష్టించుకోవాలో తెలియజేశారు. నిజజీవితంలో క్రయో ఎలక్ట్రానిక్ మైక్రోస్కోప్ ఉపయోగాలపై విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సమగ్రంగా సమాధానమిచ్చారు. అభివృద్ధి చెందు తున్న భారత దేశంలో క్రయో ఎలక్ట్రానిక్ మైక్రోస్కోప్‌ను విస్తృతంగా వాడవచ్చని, దీని ఉపయోగం వల్ల ఆరోగ్యకరమైన దేశాన్ని నిర్మించ వచ్చునని పేర్కొన్నారు. ఈ వర్క్ షాప్ ప్రారంభకులుగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ సిహెచ్ ఆరతి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మా ఊరపు సత్యనారాయణ రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో బయోటెక్నాలజీ, బోటనీ, ఆర్గానిక్ కెమిస్ట్రీ, ఫార్మాసూటికల్ కెమిస్ట్రీ ఆచార్యులు డాక్టర్ ప్రవీణ్ మామిడాల, డాక్టర్ మహేందర్ రెడ్డి, డాక్టర్ కిరణ్మయి, డాక్టర్ వాసం చంద్రశేఖర్, డాక్టర్ బోయపాటి శిరీష,డా. ప్రసన్న, ప్రొఫెసర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని జూమ్ లింకు ద్వారా తెలంగాణ యూనివర్సిటీ అనుబంధ కళాశాలల విద్యార్థులు వీక్షించారని వర్క్ షాప్ డైరెక్టర్ డాక్టర్ ప్రసన్న శీల పేర్కొన్నారు.


విద్యార్థులతో డాక్టర్ వెంకట ప్రసాద్ దాండ్లి

సబ్జెక్ట్ పట్ల అవగాహనకు స్టుడెంట్ లీడ్ కాన్ఫరెన్స్ ప్రోగాం

నవతెలంగాణ-ఆర్మూర్
పట్టణంలోని లిల్లీఫుట్ పాఠశాలలో శుక్రవారం స్టూడెంట్ లీడ్ కాన్ఫరెన్స్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులు వివిధ రకాల మోడల్స్ వర్కింగ్ మోడల్ ఎక్సిరిమెంట్ ప్రొజెక్టర్ వర్క్ పిరమిడ్స్‌తో అందర్నీ ఎంతగానో అలరించారు. విద్యార్థులందరూ ప్రతి అంశాన్ని ఎంతో చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ పిరమిడ్, మానవ జీర్ణ వ్యవస్థ, మూత్రపిండాలు, జంతు ప్రదర్శనశాల కాలుష్యాన్ని ఎలా అరికట్టడం, గణిత పరికరాలు, లెక్కలు సులువుగా చేయడం, సులభమైన పద్ధతిలో సూత్రాలను రాబట్టడం, చిన్నచిన్న పిల్లలు పండ్లు, కూరగాయలు వివిధ రకాల వేషాలతో అందర్నీ ఎంతగానో ఆలరించారు. కార్యక్రమంలో మాన్య అనే విద్యార్థి ఆస్ట్రోనాట్ తయారి దాని యొక్క ప్రాముఖ్యతను వివరించారు గవర్నమెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, కమిషనర్ రాజులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రామకృష్ణ మాట్లాడుతూ స్టూడెంట్ లీడ్ కాన్ఫరెన్స్ ప్రోగ్రాంలో విద్యార్థులందరూ ప్రతిదీ కూడా వర్కింగ్ మోడల్ చేశారని ప్రతి ఒక్కరూ చాలా బాగా వివరించారని విద్యార్థులను ప్రశంసించారు. ఈ విధంగా చేయడం వల్ల విద్యార్థుల్లో సబ్జెక్ట్ పట్ల మంచి అవగాహన వస్తుందని తమ పాఠశాలలోని విద్యార్థులు గొప్ప గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ దాస్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి సాధించాలి

- డ్వామా పీడీ సాయాగౌడ్

నవతెలంగాణ-బోధన్
మహిళలు స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా చేరి ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని డ్వామా పీడీ సాయగౌడ్ అన్నారు. శుక్రవారం బోధన్ మండలం నాగన్ పల్లిలో మహిళాశక్తి సంబరాలలో భాగంగా గ్రామ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నాటుకోళ్ల యూనిట్‌ను ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాగన్‌పల్లి గ్రామ సంఘం సాయిసుధా మహిళా సంఘం సభ్యురాలు భాగ్యలక్ష్మి నాటుకోళ్ల మదర్ యూనిట్ ఏర్పాటుచేసు కున్నారని తెలిపారు. పీఎంఎఫ్‌ఎంఈలో భాగంగా ఏర్పాటుచేసిన బొంగులు, మురుకుల తయారిని పీడీ పరిశీలించి వారికి సలహాలు, సూచనలు అందించారు. ఐకేపీ సిబ్బంది మహిళలకు రుణాలపై అవగాహన కల్పించి వారికి రుణాలు మంజూరుచేసి వారి ఆర్థిక అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. కార్యక్రమంలో డీపీఎం రాచయ్య, ఏపీఎం వినోద్ కుమార్, సీసీ దీప, గ్రామ సంఘం అధ్యక్షురాలు షేక్ ఖైరున్నీసా, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

వేసక్టమీపై అవగాహన

నవతెలంగాణ-రెంజల్
కుటుంబ నియంత్రణకోసం వేసక్టమి ఆపరేషన్లపై వైద్యాధికారులు అవగాహన కల్పించారు. శుక్రవారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇమినైజేషన్ యాక్షన్ ప్లాన్‌పై ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆరోగ్య విస్తీర్ణ అధికారులు శ్రావణ్ కుమార్, కరిపే రవీందర్ మాట్లాడుతూ.. ప్రత్యేక ఎన్ఎస్‌వి క్యాంపియన్‌ను బోధన్ ప్రభుత్వ ఆసుపత్రిలో డిసెంబర్ 4న వేసక్టమీ ఆపరేషన్లను డాక్టర్ రవీందర్ ఎన్ఎస్‌వి స్పెషలిస్ట్ వస్తున్నారని, ప్రతి గ్రామంలో మగవారికి అవగాహన కల్పించాలని వారు వైద్య సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారులు శ్రావణ్ కుమార్, కరిపే రవీందర్, డాక్టర్ ఉజ్మ, ఎమ్‌హెచ్‌ఎల్ పి లక్ష్మీనారాయణ, ఆరోగ్య కార్యకర్తలు ఆశలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో అన్నదమ్ములు మృతి

నవతెలంగాణ-జుక్కల్



మృతిచెందిన అన్నదమ్ములు

గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో ఇద్దరు అన్నదమ్ములు మృతి చెందిన ఘటన మండలంలోని నేషనల్ హైవే పైన గురువారం చోటు చేసుకుంది. ఈ సందర్భంగా స్థానికులు, ఎస్సై భువనేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం.. బిచ్కుంద మండలం తక్కడపల్లి గ్రామానికి చెందిన మేకల్ వార్ కార్తీక్ (27), మేకల్ వార్ వంశీ(25) ఇద్దరూ అన్నదమ్ముల పిల్లలు. మండలంలోని కౌలాస్ శివారులో వ్యవసాయ భూమి వద్దకు వెళ్లారు. తిరిగి వస్తున్న క్రమంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. వెనుక నుంచి వచ్చిన గుర్తు తెలయని వాహనం మోటారు సైకిల్ గట్టిగా ఢీకొనడంతో ఇద్దరు యువకులు సంఘటన స్థలంలోని మృత్యు వాతపడ్డారు. కార్తీక్ అనే యువకుడు ఇటీవలే వివాహం జరగడంతో భార్య మూడు నెలల గర్భిణీ, చనిపోయిన వారు ఒకే కుటుంబానికి చెందినవారు కావడంతో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. జరిగిన సంఘటనను గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించడంతో జుక్కల్ ఎస్సై సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్టు ఎస్సై భువనేశ్వర్ తెలిపారు.

రాష్ట్ర స్థాయి కిడ్స్ అథ్లెటిక్స్ పోటీలకు గాంధారి విద్యార్థిని

నవతెలంగాణ-గాంధారి

రాష్ట్రస్థాయి అండర్ 8 కిడ్స్ అథ్లెటిక్స్ పోటీలకు గాంధారి మండల కేంద్రానికి చెందిన కేతవత్ చెల్సియా రాథోడ్ ఎంపిక అయినట్టు వ్యాయామ ఉపాధ్యాయుడు లక్ష్మణ్ రాథోడ్ గురువారం తెలిపారు. ఈ నెల 25న జిల్లా కేంద్రంలోని ఇందిర గాంధీ స్టేడియంలో జరిగిన పోటీలో 50 మీటర్ల రన్నింగ్ స్టాండింగ్ బ్రాడ్ జంప్ విభాగంలో పోటీపడి మొదటి స్థానం పొందినట్టు చెప్పారు. డిసెంబర్ 1న మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు కామారెడ్డి జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. ఆమె ఎంపిక పట్ల పలువురు అభినందించారు.

దీక్ష దివస్‌కు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు కామారెడ్డి పట్టణంలో శుక్రవారం జరగనున్న దీక్ష దివస్ కార్యక్రమానికి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పులగం సాయిరెడ్డి, సొసైటీ చైర్మన్ నల్లవెల్లి కపిల్‌రెడ్డి, మాజీ మండల ఉపాధ్యక్షులు ముదాం నర్సింలు ఆధ్వర్యంలో వివిధ గ్రామాలకు చెందిన సుమారు వెయ్యి మంది కార్యకర్తలు పట్టణంలోని సత్యా గార్డెన్‌లో జరిగే సమావేశానికి తరలి వెళ్లారు.

ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ-తాడ్వాయి

మండల కేంద్రంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టినట్టు మండల అధ్యక్షుడు రేకులపల్లి శేఖర్ శుక్రవారం తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ ప్రజానీకానికి విద్య వైద్యం ఉపాధి భూమి ఇల్లు అంశాలు ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ధర్నా చేపట్టారు. అనంతరం తహసీల్దార్ రహీముద్దీన్‌కు మెమోరం సమర్పించారు. కార్యక్రమంలో భోలేశ్వర్ బాబు, సాయికుమార్, స్వామి, నితిన్, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి శ్రీ సాయి గార్డెన్‌లో రేపు 2001-2002 సంవత్సరం 10వ తరగతి బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్టు పూర్వ విద్యార్థులు సురేష్, ప్రసాద్‌లు శుక్రవారం తెలిపారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో సకుటుంబ సమేతంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరు కావాలని కోరారు. మరింత సమాచారం కోసం 9848980186, 9948041284 నంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

నూతన 'విద్యావనరుల కేంద్రం' ప్రారంభం

- బాధ్యతలు స్వీకరించిన జక్కుల రవి కుమార్

నవతెలంగాణ-ముప్కాల్

ముప్కాల్ మండల నూతన 'విద్యావనరుల కేంద్రం'ను శుక్రవారం ప్రారంభించారు.. అనంతరం ముప్కాల్ మండల విద్యాధికారి జక్కుల రవి కుమార్ మండల విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ఆయా ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పాల్గొని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ముప్కాల్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగారాం, కేజీబీవీ పాఠశాల ఎస్వో వినోద, ఆయా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, టీఎస్‌యూటీఎఫ్, పీఆర్టీయూటీఎస్ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నేడు ప్రభుత్వ పాఠశాలల బంద్

- విజయవంతం చేయాలి : ఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు, ఏఐఎస్ఎఫ్

నవతెలంగాణ-కామారెడ్డి



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు, ఏఐఎస్ఎఫ్ నాయకులు

తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల కాలంలో ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల పాఠశాలలో జరుగుతున్న ఫుడ్ పాయిజన్‌లకు నిరసనగా నేడు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల బంద్‌కి ఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు, ఏఐఎస్ఎఫ్‌ల ఆధ్వర్యంలో పిలుపునిచ్చినట్టు నాయకులు తెలిపారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముదాం అరుణ్, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షు లు సురేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు శివ మాట్లాడారు. రాష్ట్రంలో పేద, మధ్య తరగతి విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలలో, గురు కుల పాఠశాలలో మధ్యాహ్న భోజనం అందించడంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని నాణ్యతలేని భోజనం అందించడం వల్ల ఫుడ్ పాయిజన్‌లు జరిగి విద్యార్థులు అనేక రకాలుగా అస్వస్థతలకు గురైతున్నారని తెలిపారు. కొమరం భీం జిల్లాలో ఒక విద్యార్థిని మరణించిందని దానికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఫుడ్ పాయిజ న్‌లు తరచుగా కావడం ఇది ప్రభుత్వం నిర్లక్ష్యానికి దారి తీసిందని విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడటం సరైనది కాదని అన్నారు. వెంటనే నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందేటట్టు చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న మధ్యాహ్న భోజన బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. శనివారం జరిగే ప్రభుత్వ పాఠశాలల బంధుని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్ : నేడు జరిగే ప్రభుత్వ పాఠశాలల బందును విజయవంతం చేయాలని పిడిఎస్‌యు ఏరియా ప్రధాన కార్యదర్శి. డి నిఖిల్ శుక్రవారం తెలిపారు. శుక్రవారం పట్టణంలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తున్నా సంక్షేమ హాస్టల్ సమస్యలు, ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లోని సమస్యలు పరిష్కారం చేయడంలేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఫుడ్ పాయిజన్ వల్ల దాదాపు 51 మంది విద్యార్థులు చనిపోయారన్నారు. అయినా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటని అన్నారు. గురుకులాలు, హై స్కూల్స్‌లో సమస్యలను పరిష్కారం చేయాలని, ఫుడ్‌పాయిజన్ ఘటనలు పునరావృత్తం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారులని పర్యవేక్షణ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. లేని పక్షంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు. నేడు జరిగే ప్రభుత్వ పాఠశాలల బందును విజయవంతం చేయాల విద్యార్థులకు ప్రిన్సిపల్, హెచ్ఎంలకు కోరారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు బీరుగొండ, చందు, సాయిలు అరవింద్ మోహన్, సిద్ధూ తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల విస్తరణ, వంతెనల పునర్నిర్మాణ పనులకు ఆమోదం

- మంత్రికి విన్నవించిన పొద్దుటూరి వినయ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్



మంత్రికి వినతి పత్రాన్ని అందజేస్తున్న కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి వినయ్‌రెడ్డి

రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి శుక్రవారం జిల్లా పర్యటనలో భాగంగా నియోజకవర్గంలో రోడ్ల విస్తరణ, వంతెనల పునర్నిర్మాణ పనులకు వినతి పత్రం ఇచ్చిన వెంటనే ఆమోదం తెలిపినట్టు కాంగ్రెస్ యోజకవర్గ ఇంచార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గంలోని ఆర్‌అండ్‌బి సింగిల్‌లైన్ రోడ్డు విపరీతమైన రద్దీగా ఉండటం, దెబ్బతిన్న రహదారి వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతూ ప్రమాదాలకు లోనై గాయాల పాలవుతున్నారన్నారు. లో లెవల్ వంతెన వల్ల వర్షాకాలం రహదారులు చెడిపోవడం, మునిగి పోవడం వల్ల ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని అన్నారు. మండలంలోని మంథని రహదారి మీదుగా పిప్రి నుండి దేగాం వరకు రోడ్డు వెడల్పు సుమారు 9.5 కిలోమీటర్ల కోసం 16 కోట్ల రూపాయలు, రాంపూర్, మిర్దాపల్లి రహదారి మీదుగా దేగాం వరకు రోడ్డు వెడల్పు సుమారు 7.2 కిలోమీటర్ల రోడ్డు కోసం 14కోట్ల రూపాయలు, నందిపేట్-జన్నేపల్లి ప్రధాన రహదారి తల్వేద వరకు రోడ్డు వెడల్పు కోసం విస్తరించడానికి సుమారు 3.4 కిలోమీటర్ల రోడ్డు కోసం 7 కోట్ల రూపాయలకు ఆమోదం తెలిపినట్టు చెప్పారు. రాంపూర్, మిర్దాపల్లి రోడ్డు మీదుగా దేగాం మధ్యలో గల రోడ్డులో మైనర్ వంతెన పునర్నిర్మాణం కోసం సుమారు 3.5 కోట్లు , పిప్రి నుండి దేగామ్ మధ్యలో మైనర్ వంతెన పునర్నిర్మాణం కోసం సుమారు 3.5 కోట్లు, పిప్రి నుండి ఖానాపూర్ మధ్యలో గల మైనర్ వంతెన పునర్నిర్మాణం కోసం సుమారు 2.5 కోట్లు, మొత్తం సుమారు 46 కోట్ల 50లక్షలు రూపాయల ఎస్టిమేషన్ కాపీని మంత్రికి ఇవ్వగానే ఆమోదం తెలిపినట్టు చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డికి నియోజకవర్గం ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు.

ప్రైవేటు ఆస్పత్రుల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలి

- పిఒడబ్ల్యు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గోదావరి

నవతెలంగాణ-ఆర్మూర్



మాట్లాడుతున్న పలువురు

ప్రభుత్వ హాస్పిటల్ ను బలోపేతం చేయాలని, కార్పొరేట్ ప్రైవేట్ హాస్పటల్ ఫీజుల దోపిడీని అరికట్టాలనీ పిఒడబ్ల్యు రాష్ట్ర ఉపా ధ్యక్షురాలు గోదావరి అన్నారు. శుక్రవారం పట్టణం లోని ప్రభుత్వ హాస్పిటల్, ప్రైవేట్ హాస్పటల్లో సర్వే చేసి రోగులతో మాట్లాడారు. ఈసందర్భంగా గోదావరి, పీవైఎల్ జిల్లా అధ్యక్షులు అనీస్ మాట్లాడుతూ... ప్రభుత్వ హాస్పిటల్స్‌లో మెరుగైన వైద్యం అందక పోవడంతో ప్రజలు తప్పని పరిస్థితిలో ప్రైవేట్ హాస్పిటల్స్ ను ఆశ్రయిస్తున్నారని వారు అన్నారు. ల్యాబ్‌లు, స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు డాక్టర్లకు ఇచ్చే కమీషన్‌లతో కూడా అధిక భారం పడుతుందని, ఈ వ్యవహారం పై ప్రభుత్వం దృష్టి సాధించాలని అన్నారు. టెస్టుల పేరుతో, మందుల పేరుతో ఆపరేషన్ల పేరుతో లక్షల రూపాయల బిల్లులు వేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ డయాగ్నొస్టిక్ సెంటర్లపై మెడికల్ మాఫియాపై ప్రభుత్వ నియంత్రణ ఉండాలని డిమాండ్ చేశారు. సర్వేలో ప్రగతిశీల యువజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి.రవి, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకులు కే.నర్సక్క, డివిజన్ ఉపాధ్యక్షురాలు జి.పద్మ సహాయ కార్యదర్శి ఆర్.పుష్పలత, ఎస్.లక్ష్మి, ప్రగతిశీల యువజన సంఘం మనోజ్ ,మోహన్ శీను , ఎం హరీష్ తదితరులు పాల్గొన్నారు.